అచ్చుకొఱకు సిద్ధముగానున్న గ్రంథములు

---

1. చంద్రగుప్త:— చరిత్రవిషయికమైన విచిత్రనవల.
2. ఆంధ్రభారతి:— భాషావిషయికమైన గొప్పనాటకము.
3. ఉషఃకాలము:— అత్యద్భుతమయిన చరిత్రవిషయిక నవల.
4. లా[illegible]:— అత్యద్భుతమైన కల్పితనవల.
5. రసపుత్రస్త్రీసాహసము:— భయంకరమైన చరిత్రవిషయిక నాటకము.

మాకు జాబులు వ్రాయువారు తెనుఁగునఁగాని ఇంగ్లీషునఁగాని స్పష్టముగ నిట్లు వ్రాయవలెను.

ఆంధ్రగ్రంథ రత్నమాలా కార్యస్థానమువారికి—

బరంపురము.

అయ్యా!

నన్నుఁ దమగ్రంథమాలలో శాశ్వతపు చందాదారునిగాఁ జేర్చి మీరు ప్రకటించు గ్రంథములన్నియు నెప్పటికప్పుడు నాకు వి. పి. మూలముగఁ బంపుచుండవలెను. ప్రవేశ రుసుము 2 అణాలు ఇందుతోఁ బంపినాను లేదా వి. పి. తో కలిపి వసూలు చేయవచ్చును.

పేరు..

హోదా..

గ్రామం..

పోస్టు........................జిల్లా..................

రాఁబోవు రెండవగ్రంథము.

చంద్రగుప్త! చంద్రగుప్త!! చంద్రగుప్త!!!

చక్కని బైండింగు! కారు చవుక!!

ఇదివర కెన్నఁడును మనయాంధ్రభాషలో నెవ్వరును జూచి యెఱుఁగని యద్భుతమైన యీచరిత్రవిషయికనవల మనయాంధ్రభాషాయోషామణికి నూతనాలంకారమని చెప్పనలసియున్నది. మగధేశ్వరుఁడగు ధననందునిచేఁ జాణక్యుఁడను నొకబ్రాహ్మణుఁడు పరాభవమొంది నందవంశము విధ్వంసమొనర్చెదనని ప్రతిజ్ఞఁబూనుటయు, మగనిచే నవమానింపఁబడిన మురాదేవి దుఃఖమును, చంద్రగుప్తుని సుగుణపరాక్రమములును, చండశాసనుండగు చాణక్యుఁడు చంద్రగుప్తునిఁ జక్రవర్తినిఁ జేయుటకై పాటలీపుత్రమునకు వచ్చిచేసిన మాయలు మంత్రములు తంత్రములు కుట్రలును, మురాదేవి శపథములపై రాజునకెగ్గుఁబుట్టించు విధములును, ఆమెయెడ రాజునకుఁ గలమోహమును, చంద్రగుప్తుఁడు చక్రవర్తియగుట కంగీకరింపని రాక్షసామాత్యుని పట్టుదలయు, సత్యనిష్ఠయు, చాణక్యుఁడువానికిఁ బెట్టిన కష్టములును, చంద్రగుప్తుని రాజుగాఁ జేసినవిధమును ఈనవలయందు మిక్కిలి చక్కఁగవర్ణింపఁబడి గ్రంథమంతయుఁ గడవరకుఁ జూచినదనుక విడువబుద్ధిపుట్టదు. దీనిని మా చందాదారులకుఁ ద్వరలోనే యొసంగుచున్నారము. గ్రంథకర్త భోగరాజు నారాయణమూర్తి.

ఆంధ్రగ్రంథరత్నమాల.

మొదటిరత్నము.




కృష్ణాకుమారి.

చరిత్రవిషయిక పద్యకావ్యము.

ఇది

భోగరాజు నారాయణమూర్తిచే

రచింపఁబడియె.



మొదటికూర్పు, 1000. ప్రతులు.

కాకినాడ:

స్క్రైబ్ అండ్ కో, ముద్రాయంత్రశాలయందు ముద్రితము.

1912

 [వెల 12 అణాలు

రాజపోషకులు.

శ్రీ నాయని వేంకటరంగారావు బహద్దరువారు,

మునగాల.

శ్రీ కందుకూరి బాలసూర్యప్రసాదరావుపంతులు

బహద్దరువారు, ఉర్లాము.

శ్రీ రాజా విశ్వేశ్వరసింక బహద్దరువారు,

సంగమువలస.

ఉపోద్ఘాతము.

ప్రబంధములు వ్రాయుటయందు నాకిదియే ప్రథమ ప్రయత్నమైనను పవిత్రచరిత్ర యగు శ్రీ కృష్ణాకుమారియందు నాకుఁగల భక్తిచేత నసమర్థుఁడనయ్యు నామె జీవితమును పద్య రూపముగ వ్రాయ సాహసించినాఁడను. నే నీగ్రంథమునఁ జేసిన చిన్నచిన్న మార్పు లొకకొన్నిటెంతు కలవు. అయ్యవి చదువరులకే విశదమగును. నే నీగ్రంథము వ్రాసి చాలకాలమైనను మా కృష్ణాకుమారి కీమధ్య నెన్నియో గండములు సంభవించినందున నింతవరకుఁ బ్రకటింపఁబడ లేదు. మహనీయు లెవరైనఁ గల దోషముల నెఱింగించినచో వారికిఁ జేతులజోడించి రెండవకూర్పునందు దిద్దుకొనుచున్నాఁడను.

చందాదారుల కొక విన్నపము.

మాతృభాషాయోషామణిని సేవించుచు నుతభక్తిఁ బ్రాపసత్తి ననువాంఛచే నేనాఁడీగ్రంథరత్నమాలను నెలకొల్పినారమో కాని నాఁటినుండి నేఁటివరకును మా యుద్యమమున కెందఱో విఘ్నములఁ దలపెట్టుచుండిరి. చందాదారులకు మాయెడనున్న యభిమానముచేతనో మాయుద్యమము సదుద్యమమే యగుటచేతనో కాని తత్ప్రయత్నములు మా కథైర్యమును బుట్టింపలేదు. కొంచెము కాలవిళంబనముమాత్ర మొనర్పవలసివచ్చినది. మా గ్రంథమాలయందుఁ బ్రకటించు మొదటిగ్రంథరత్నము కృష్ణాకుమారి యనియే ప్రచురించితిమి కాని, తొలుదొల్త నేటెస నొక నవల వెలువడినయెడలఁ జదువరుల కుత్సాహకరముగనుఁ

ము నని యెంచి "చంద్రగుప్త" యను నవల నిరువదిదినములల
నతిత్వరలో ముగించితిని. కాని తా నొకటి తలఁచు నెడ దై
మొకటి తలచును గదా ? నవల యించుమించుగఁ బెద్దగ్రం
మగుటచేతను, మేమీ మహోద్యమ మారంభించిన దిది
మొదటివత్సరమగుటచేతను, కొంచెము ధనలోపముచేతను,
ము మొదటనిశ్చయించుకొనిన కృష్ణాకుమారియే ప్రకటింపవల
వచ్చినది. ఇందుకుఁ గూడ నెన్నియో యాటంకములు గల్గె
గాని మాయుద్యమమునకు భంగముఁ గలుగలేదు. సత్కార్య
ములకేగదా యెక్కుడుగ నాపదలు వచ్చుట ? మే మీగ్రం
మును గాకినాడలో ముద్రింపవలసి వచ్చినది. మేము మొద
నిశ్చయించుకొనినట్లు క్యాలికో బైండు చేయించుటకు మాకక
డ దొరలు కుదురలేదు. అందుచే చెన్నపట్టణమునకు బైండింగు
కొరకు పంపవలసివచ్చినది. అందువలన నెంతయో యాలస్యమ
గూడగల్గును. చందాదారులు ప్రతిదినమును గ్రంథముకొరకు
మ్ముఁ దొందరపెట్టుచు నుత్తరములు వ్రాయ నారంభించిరి.
న్ని కారణములచేత మే మీ మొదటిగ్రంథమును క్యాలికో బై
డింగుఁ జేయించ లేకపోతిమి. ఇదియునుగాక గ్రంథము నాడె
జిన్న దేయగుటచేత నీనాటికిమాత్రము చందాదారులను క్షమింప
గోరుచున్నాము. రెండవగ్రంథము క్యాలికో బైండింగు జేయి
చియే పంపుచున్నారము.

కృతజ్ఞతావందనములు.


మే మీచిన్న గ్రంథరత్నమాలను నెలకొల్పినప్పటినుండి
మాయుద్యమమునకు సంతసించి తమకుఁదోచిన ధనసహాయ

ముఁజేసి రాజపోషకులై మాయుద్యమమును గౌరవించిన మహన
గాల ప్రభువులగు శ్రీ నాయని వేంకటరంగారావు బహద్దరుగారి
కిని, ఉర్లాము సంస్థానాధీశ్వరులగు శ్రీ కంచుమర్తి బాలసూర్య
ప్రసాదరావుపంతులు బహద్దరుగారికిని, సంగమవలస జమీందా
రులగు శ్రీ రాజా విశ్వేశ్వర నిశ్శంక బహద్దరు వారికిని, ఆనర
బుల్ శ్రీ గాదె రాఘునరావు పంతులుగారికిని అనేక వందనము
లాచరించి మామండలివారు నిరంతరము విధేయులై చరించు
చున్నారు. మే మీ సదుద్యమ మారంభించినది మొదలు మ
మ్మెల్లవిధంబుల నాదరించుచు మాకార్యస్థానము నెలకొల్పుకొ
నుటకై తమగృహంబునఁ గొంతభాగంబు మాకిప్పించి దినదిన
ముఁ బ్రోత్సాహపెట్టుచు ననేకవిధముల సాహాయ్యముఁ జేయు
చున్న బ్రహ్మపుర గ్రామరక్షక సంఘాధీశులగు (**Municipal
Manager**) శ్రీ గురుభాగవతుల సూర్యనారాయణ పంతులుగా
రికి మాకృతజ్ఞతావందనము లర్పించుచున్నారము. దినదినము
మేముపడు ప్రయాస నీక్షించుచు ఈకార్యభారమును మోయు
టకై తాముకూడ నొకభుజమొసంగి మాకుఁ దోడ్పడిన శ్రీ కో
రుకొండ జగజ్జననీరావుగారికిని, మాతో తమకుఁ బరిచయము
లేకపోయినను భాషాభిమానులగుటచే తాము చందాదారులగు
టయేకాక తమమిత్రులఁగూడఁ బ్రోత్సాహపఱచి మాగ్రంథ
మాలకుఁ జందాదారులుగఁ జేర్చి తమయభిమానమును వెల్లడిం
చిన దూరదేశవాసులగు మహాశయులకును గూడ మేము వంద
నము లాచరించుచున్నారము.

శ్రీ

కృష్ణాకుమారి.

ప్రథమాశ్వాసము.



దయ సేయుమనస్ హృదయ♦సీమ నెంతే నుల్లసించి, యెం
తో దయతోడ నూతనకృ♦తుల్ గుల్పృత్తిగ నందఁజేసి, తా
మేదుర మైనకీర్తి న♦మేయముగాఁ గనఁజేసి, మాకుసిం
ద్రావణానురక్తి శుభ♦మందఁగఁజేయుత గృష్ణరాయనిన్

...గుకీర్తిఁగాంచుచుం మా♦ర్గంబొచు, నీయాంధ్రదే
శులకెల్ల నైజగుణరా♦జంబై యశోంబొంది, ని
ల్లమఁ గృష్ణభూపసుతుఁ♦డౌ నాంధ్రభాషానమా
వేంకట కృష్ణరాయమదిలో♦ నన్నిచ్చలు న్నిల్పుఁగ్ 2
! అన్న పదానమండపనని వా♦స్యంబాఁడుచున్నాఁడె" "తే
ల్లి గజాననుండవని న♦న్నావంగ నట్లంటివి" నం
...హరింపఁపులకుఁ దా♦ నేవేళలం నైకమ
గూర్చెడు తల్లి కూర్మిఁగనుఁగొ♦తన్ గృష్ణరాయాగ్రసేన. 3
కృష్ణుఁడు నిదురపోయెనిఁక బూ♦చీ! రాకెమంచుమ్మాలకై
చ్చెగ జోచు తల్లిఁగని "నే♦నిద్రింప నాబూచితో
పోరఁగ నాడుకొందు" ననుచుం♦ ముద్దారఁగాఁ బల్కు న
కారుఁడు నందబాలుఁడు కృపన్ ♦ మన్నించుఁగృష్ణార్యనిన్॥ 4

చ॥ జలదములోని మెఱ్ఱుపు చందము, కాఁగెడు నట్టి పాలపై
నలరెడు పొంగుభంగి, నల యంబుధిలోని తరంగమట్లు, తా
నిలుకడలేని లచ్చి జననిందితచంచలవృత్తిమాని, ని
చ్చలు వసియించుఁగాతఁ గృపసాకుచు మాకృతినాథునింటిలోన్॥

ఉ॥ మూల్గక యేశ్రమంబనక పొల్పుగ గ్లీడరుగారి చెంత వ్రేం
టు ల్గమవారియు లేఖకులటుల్ పనివాయువులన్ నొసళ్లఁగో
ల్ల ల్గణియించి వారియుపనులంగలవాఁడు చిరాయువిచ్చి య
న్నాల్లమొగాల జేఁడు కయ ... వేంకటరాయపుత్రులన్॥

సీ. అడుగఁడు లంచమెవ్వరిని; ... వసు నిచ్చు పటంచు నెప్పుఁడిరి
ప్పుడు ; తనవారు వీరు పెరవారనియెన్నఁడు ; మొక్కుమొక్కి త
న్నాశించువారికోరికల నప్పుడ చక్కఁగఁ జేయువాఁడు ; నా
కుసుముల తింత్రిణాయఁ ... ॥

కం॥ కలకలనవ్వులఁ గులుకుల
పలుకులఁ ... చిలుక ... లకల
న్నలుకపు పలుకులు ...
పలుకుల ... ॥

గ॥ కవులఁ గనకున్న నవ్వారి గ్రంథములని
గాంచుటన్ వారిఁ గన్నట్లె యెంచి తలంతుఁ
... ముక్క తిక్కనాది
యాంధ్రకవిరాజుల మహాత్మ నతిముదమున॥

చ॥ ధీతరభారతీకరుణచేఁ జననాఁటనె పుట్టె నెవ్వియున్
... నాకు నేర్పిన కవిత్వముగాదని యెంచి నే గురు
స్మరణ ... చేయుచున్నమానె ? నుతులు సల్పెద వేంకటరాయశాస్త్రికిన్
“ దివుపతి వేంకటేశకవిధీరుల ” కున్ గురుభావ మొప్పఁగన్॥

చ॥ అనుపమపండితాన్విత స ♦ భాంతరసీమల మేటికీర్తిచేన్
గను సుకవీంద్రులం గనుల ♦ గాంచి సహింపక సన్నిపాతబ
ద్ధునివలె ప్రేలు మూర్ఖక ♦ ధూర్తుని నిందలు సేయు సంచర
ట్లనయముఁ గొంతమేలుఁ బడ ♦ యంగలవాఁడను వానిసత్కృపన్॥ 11

మ॥ సుకవుల్ సాకృతిఁ జూచి బాపురె యటం ♦ చున్ మెచ్చ ; నైజంబుమా
నక తామయ్యెడ నిందసేయఁ దొడఁగన్ ♦ దద్దృష్టిదోషంబుఁ జెం
దక నాగ్రంథము సొంపుఁ జెందదె ? మహా ♦ ధర్మాత్ములే వేళ నా
కుకవిస్వాములు ; వారికిన్నుతులు చే ♦ కూర్చెద్ సేతు స్వార్థార్థినై॥ 12

వ॥ అని యిష్టదేవతా ప్రార్థనాదికం బాచరించి యే నొక్కనాఁ డాత్మగ
తంబున॥ 13

ఉ॥ కలదిప్పుడెంత వేసినఁ గొమ ♦ కన్నుల సొమ్మున కమ్మి విసన
మ్ముల నాదరించువారు గలరె ♦ యింత సత్యముగాఁ గనంగ నేఁ
దలఁచి తలఁచుకృత్యము ల ♦ సత్యములాడను [illegible]
మ్ములవుచు మన్మనమ్మున ♦ మున్నె యెఱింగిన వాఁ[illegible]చేన్॥ 14

శా॥ కాలంగాలమునుండియుం గలుగు వాం ♦ ఛల్ దీర, నాపుణ్యముల్
ప్రాల న్నమ్మినవాఁడ వెందు ననుఁ జా ♦ లం జెల్ల మేత్మెలనన్
సాలంకారముగా విరాళిఁ గృతిక ♦ న్యాదానమున్ జేయఁగా
నాలోనేనె తలంచుకొందు హరునిన్ ♦ జర్చింపు చున్నంతలోన్॥ 15

సీ॥ తొలుదొల్తఁ దనసన్నిహి ♦ తునిఁగా ననుఁజేసి
కొని యాదరించిన ♦ ఘనుఁ డెవండు
ఘనులకెల్లఁ దోడ ♦ ననుఁ గూర్చి చెప్పి య
శమ్మొందఁ జేసిన ♦ సాహసుఁ డెవఁడు
సరససద్గ్రంథక ♦ ర్తనుగ నాకుఁ గీర్తి
ప్రాప్తంబుఁ గావించు ♦ చతురుఁ డెవఁడు

క్రీస్తాష్టకమాలి.

[illegible] త[illegible] [illegible] ♦ [illegible]తోపాధ్యాయ
పనపి నిష్పించిన ♦ [illegible]యుఁ[illegible]

[illegible] క్రీస్తు[illegible] [illegible]♦[illegible]యందుఁ
[illegible] క్రీస్తున్ [illegible] నా ♦ యాత్మలోనఁ
[illegible] [illegible]యాచి ♦ తగినవరుఁడ
[illegible] [illegible]హించి మెచ్చి మో♦దించిమించి॥ 16

[illegible] యని ♦ [illegible] [illegible]
[illegible] [illegible] జయసూచ♦కమ్మనంగ
[illegible] [illegible] [illegible]♦యార మప్పుడు
[illegible] [illegible]♦[illegible]॥ 17

[illegible]ములేచి [illegible]ములఁ [illegible]
[illegible] [illegible]సమాజ
[illegible] [illegible] [illegible] ♦ [illegible]
[illegible] [illegible] ♦ [illegible]॥ 18

[illegible] [illegible] [illegible]♦[illegible] [illegible]తయుఁ [illegible]
[illegible] [illegible]వులు ♦ మీరఁగ [illegible] శీతలో[illegible]
[illegible] [illegible] [illegible]♦సంగినవెంప [illegible] [illegible]
[illegible] [illegible] కుతు♦కమ్మున నిల్పెడలం[illegible] [illegible]॥ 19

[illegible]త్మ[illegible] ♦ నారులారోపించు
ఘోరనిందలకెల్లఁ ♦ గొంగుపట్టి
[illegible] [illegible] ♦ [illegible]రుల [illegible]
[illegible]తముఁ [illegible] ♦ నడుముఁగట్టి
[illegible] ♦ దుర[illegible] జనించు
జాలినంతయు నొక ♦ మూలఁ [illegible]

ప్రవిమలామోద సౌ ♦ రభ్యముసఁ దేలు
చక్రిదంపతుల శృ♦ంగారకేళి

గీ॥ సురల కమృతంబుఁ గుడుపఁగఁ ♦ జుట్టఁ బెట్టి
శాఖలతలలపై మెట్టి ; చీ♦కటులఁ గొట్టి
రాజితాకాశసీమ నా ♦ రాత్రి జెట్టి
16 పాల్పడె దేసిగన్న ముస్తుల♦పట్టి పుట్టె ॥ 20

ఉ॥ స్ఫీతిగఁ జల్లగాలులును ♦ వెన్నెలవన్నెలు వియ్యమందు నా
రాతిరి మీఁది మేడను వ♦సంతమునందొక యూజిచైరుపై
నాతఁడు గూరుచుండి ముద ♦ మారఁగ క్యాండిలులైటు చెంతఁ దాఁ
17 జేతను వేదశాస్త్రమును ♦ జేకొని లోనఁబఠించుచుండఁగాన్ ॥ 21

క॥ ఆతని యింటికేఁగెదు న
న్నాతఁడుగని యెదురువచ్చి ♦ యాసనమిడి లో
నాసించె న్నాకుశలము
18 నాత్మప్రమోదంబు గోడ ♦ నడిగియు సదయన్ ॥ 22

క॥ ఈరాకస్మికరాకఁ
గారణమేమైన నుండెఁ ♦ గలదని యెంచున్
మీరాదరమారన్వీన
19 ...యనుచుఁ బల్కె ♦ నే నాతనితోన్ ॥ 23

వ॥ లక్షణంబు మనుద్దేశ ... కొంతప్రసంగమ్ము
గావించి నేఁ జెప్పంబోవు నంశమ్మునకు సంబంధంబు గలుగఁజేసికొని ॥ 24

గీ॥ కడపఁ గేవలమును నియో♦గమునఁగాక
శుద్ధవైదికమునఁగాక ♦ సొంపుమీర
మన్మనోద్దేశ మాతని ♦ మనమునంటఁ
బలుక నాతండు చిఱునవ్వు ♦ లొలుకఁ బలికె ॥ 25

కృష్ణాకుమారి.

అమ్మా! కవితాకన్యక
[illegible]యించితిబిడ్డ; ♦ నేనెఱుఁగనా కో
యమ్మ్యెడ మాపూర్వులకుఁ
[illegible] మీయాసవేల ♦ [illegible]గులోఁగిన్ 26

[illegible]ష్ట్రీ భూ ♦ పాలురోయన నేల
తేలఁగలా రారు ♦ వేలవారు
[illegible] ♦ ప్పంచరీకాలక
జాలకుం గొమరు లా ♦ ర్వేలవారు
[illegible] ♦ [illegible]
విపాశితసింహు లా ♦ ర్వేలవారు
[illegible] ♦ టుపరాజసీమల
విద్యావినోదు లా ♦ ర్వేలవారు
[illegible] ♦ [illegible]పత్త
[illegible] ♦ ఖండభోగ
రాజులై కవిరాజులై ♦ రాజరాజ
[illegible] మీ యాదు ♦ వేలవారు॥ 27

[illegible]! [illegible]కృతి కన్యక
[illegible] మా కేలకల ♦ పనువారెవ రా
[illegible] మోకాలొడ్డెడు
[illegible]గాక ♦ వినుతచరితా॥ 28

[illegible] బలుపితముఁ
[illegible] ♦ జెప్పెదనాకుఁ
గలమతము౦ దాఁపక ని
శ్చలభావముతోడ విబుధ ♦ సన్నుతశీలా। 29

గీ॥ తతభయంకరమైన భే ♦ తాళశాకి
నీమహాఢాకినీ మంత్రి ♦ నికరమట్లు
కఠినపదములఁ జేర్చెడు ♦ గ్రంథకర్త
26 తాను తనలోనె యూఁగించు ♦ మానసలయ॥

ఉ॥ ద్రాక్షపాకశమానముల ♦ సప్రసధారల, నాటకేళివా
గ్దాటల, నాకునాటల, సు ♦ ధారసధారల, సేరుటీల, నె
వ్వారికవిత్వ మింపగునొ ♦ వారెకదా, కవు లాకవిత్వపుం
ఘాటియె లేకయున్నఁ గవ ♦ నమ్మన కాశ పహింపనేటికిఁ॥

సీ॥ పలపన్నపోదు కాం ♦ చెలనన్నరాదు స్వే
చ్ఛాకవిహారంబును ♦ సలుపుఁగాని
ఘనమున్నయట్టివా ♦ గ్రీతుఁ జేఁజిక్కఁడు
గతభవాద్రిపై ప్రత్య ♦ క్షమ్ముఁగాని
మునిమార్గ పరిమార్గ స్తోత్ర ♦ ములనైనఁ జేరదు
జననకాలపు విశే ♦ షమునఁగాని
ఎంతయున్నఁబిలిచ ♦ నెంతఁ జేరదు తనం
27 తటనె తానగోర ♦ వచ్చునదే కాని॥

గీ॥ బలిమిఁ బట్టినఁ గామరూ ♦ పులు నిగిడ్చి
వాక్కుముఖమని మా ♦ మంత్రిపటన
నాట్యమునకుఁ దీరము ♦ టాడఁగించుఁ
28 ఓజోభయాకృతి నాకవి ♦ తాపధూతి॥

గీ॥ ఘంటకొక పద్యమల్లెడు ♦ ఘనుఁడొకండు
పద్యమేయల్లఁజాలని ♦ ప్రముఖుఁడొకఁడు
కవితయను పేరుపెట్టి ♦ కవియొకండు
29 తప్పులెంతురు సత్కవుల ప ♦ ద్యములయందు॥

గీ॥ ఎంచి రెండు శ్లోకాల్ తెనిం ♦ గించినాయి
సంకీర్తనకాళ్ళకు మెప్పులు ♦ కీర్తి తెచ్చి
శ్రీ యానర్తికీకర్తల్ల♦కిట్ట మెచ్చకుఁ
బుట్టకొను నెడ మృదుశైలి ♦ పట్టుఁ డునె॥ 34

వ॥ అని పలికి, భృగువంశ సింహుఁడై నన్ను సాహిత్యంపు సకలపండిత వాయుని స
మ్మతంబై నూతనభావాన్వితంబై ననవాలంకారకాంచయానంబై స్వర్గసు
త్వంబు నాకెగా శెల్లరకుంగాడ మోహకరంబగుటను సందియంబు లేని స్తు
తియించి సత్కృతికి వ్యాపారంబు బవశ్యంబ కాపించెడ నని కపురం
పుఁ దాంబూలంబొసంగ మిపుచే నాకెతింగింప నేనొక్క నాఁ భమహాత్మ
మ్మునఁ గృతినిర్మాణమ్మునకుం గడంగి మంగళాచరణమ్ముగ ముందుగ నమ్మ
హాశయుని వంశావతారమ్ముంచుక యభివర్ణించెద॥ 35

వంశావతారాభివర్ణనము.

కం॥ శ్రీవైష్ణవ కులమునను
శ్రీవత్సస గోత్రవిప్రులు ♦ చెలువొందిరి సు
శ్రీవిభవోపేతమ్ముగ
వారిరి శ్రీదేవరాజు ♦ వారలు పేరౌ॥ 36

సీ॥ సామ్రాజ్యవైభవ ♦ ర్తనమన్న సామ్రాజ్య
రాజులౌరా ! దేవ ♦ రాజు వారు
మానితసన్మార్గ ♦ మానంబునం బరా
రాజు లౌరా ! దేవ ♦ రాజు వారు
పటుతరసామ్రాజ్య ♦ పాలనంబున రామ
రాజులౌరా ! దేవ ♦ రాజు వారు
భానురశ్రీభోగ ♦ భాగ్యంబులఁ భోగ
రాజులౌరా ! దేవ ♦ రాజు వారు॥

గీ॥ సారవిస్తార కవితార♦సజ్ఞమూర్తి
లక్ష్మయమ్మగ శ్రీరామ♦రక్షఁ గలిగి
లక్కలేనట్టి పలుసొమ్ము♦లను ధరించి
రాజిలెడువారు శ్రీదేవ♦రాజువారు॥ 37

సీ॥ రంజిల్లె నాహైదర♦రాబాదుఫాదుషా
గారిచే మన్ననల్ ♦ గాంచికాంచి
పిదప నశ్వారావు♦పేటసంస్థాన మె
ల్లను మేలనంగ న♦లంకరించి
శనివారపుంబేట ♦ జననాథుచెంగట
మన్నీల్ శబాసన ♦ ఎన్నె కెక్కి
ఆకోలనరఘారు♦ణీపాలవరమహీ
రాజ్యంబునన్ మేటి ♦ ప్రాజ్యతఁగని.

గీ॥ యాశ్రితావనసేతఁ బు♦ణ్యములఁ గాంచె
ప్రభువరుల గారవమ్మునఁ ♦ బరఁగవిల్లె
దేవబ్రాహ్మణమండనఁ ♦ బెజకిల్లె
నమ్యసుతాలి ♦ వేంకటరాయమణి॥ 38

ఉ॥ పూనుకుతోఁట నవ్విభున♦కున్ గలిగెన్ వసంతవైదికా
చారపరాయణుం డని♦తమ్మును ... దిగ్విభవాదసపం
... కీర్తివిహారుఁడు బంధువార మ
య్యారె యనంగఁ బుట్టె వర♦దార్యుఁ డుదారసదంతరంగుఁడై॥ 39

వ॥ కేవల లౌకికవ్యాపార పరాయణగణవిహారుండయ్యు శుద్ధవైదికాచారనిభ
ద్ధుండయిన నన్నారాయణామాత్యునకు ... గ్రహంబున నొక్కకుమారుండు
ను గ్రమారితము ... 40

గీ॥ దైవభక్తియుఁ బలిభక్తి ♦ భాస్కరక్తి
యాశ్రితావనాసక్తి వి♦ద్యానురక్తి

బాయదెప్ప డారామ సౌ♦భాగ్యసీమ
రమ్యసుగుణకదంబ శ్రీ♦రత్నమాంబ॥

వ॥ కుమారుండగు వేంకటరాయాభిధానుండు విశేషశేముషీ శ్రీయుండై

సీ॥ స్వపితామహుని కటా♦క్షమునఁ బండితుఁడయ్యెఁ
బారసీదేశంపు ♦ బాసయందు
ఎమ్మె బియల్ ప్యాస♦యినవా రినెదిరించు
పాండితింగనె దొర♦బాసయందు
రచి ననేకగ్రంథ♦రచనాధురీణుఁడై
పటిమఁ గాంచెను మాతృ ♦ భాషయందు
విద్వజ్జనుల్ మెచ్చ ♦ వినుతవిద్వాంసుఁడై
పటుకీర్తిఁ గనెఁ దొలి ♦ బాసయందు

గీ॥ సారసద్గుణాలస దలం♦కారమూర్తి
రాజకార్యనిర్వహణాధు♦రంధరుండు
పటుయశశ్శాలి విస్తార♦భాగ్యశాలి
రహితదుష్ఠంత్రి వేంకట♦రాయమంత్రి॥

వ॥ మఱియును నమ్మహనీయుండాంగ్లేయోద్యోగియై కాలముఁ గడుపుచుండ॥

సీ॥ ఏరాజుతనపేర ♦ మృత్యుంజయనగర
మను క్రొత్తపట్టణం ♦ బమరఁ గట్టె
ఏమహామహుఁడు ధ♦రామర శ్రేణికి
బంగారుకొండయై ♦ ప్రతిభఁ గాంచె
ఏరాయఁడు క్షేమ ♦ మూరురాయరిగింపఁ
దై డంబుమీరఁ బ్ర♦ఖ్యాతిఁ గనియె
ఏసదాచారుండు ♦ దాసదానుకవిర
క్షణకంకణమ్మును ♦ గట్టుకొనియె

సీ॥ నట్టి మృత్యుంజయతాల్లూక♦లాధినేత
స్వీయవిఖ్యాత సంస్థాన ♦ సీమయందు
నతనికుద్యోగమునునిచ్చి ♦ యాదరించె
ఘనతఁగల్గించు సుజనసాం♦గత్యమందు॥ 45

వ॥ పదంపడి నవ్వేంకటామాత్యుండు చతురవర్తనంబున నిజరాజానుగ్రహపా
త్రుండై వరలుచుండ॥ 46

సీ॥ “కవితాప్రసంగంబుఁ ♦ గావించు వేళల
నాస్థానకవియట్లు ♦ [illegible]
రాజ్యసత్కార్య ని♦ర్వహణం బొనర్చున
ప్పుడు మంత్రిలీల మె♦ప్పులుఁ గాంచు
గ్రంథకాలక్షేప ♦ కాలంబునందును
పౌరాణికునిభంగిఁ ♦ బ్రస్తుతిఁ గను
జాతకవిషయముల్ ♦ జర్చించునప్పట్ల
జ్యోతిష్కుఁడాయనఁ ♦ బ్రీతిఁ గొలుపు
గీ॥ నిదియుఁ సదియన నేటికి ♦ నీతఁడన్ని
టంగలఁడ” టంచు “సుగురుఁ♦డా”యటంచు
ప్రభువును తదనుచరులును ♦ బ్రస్తుతింప
రాజిలె నయారె! వేంకట♦రాయసూరి॥ 47

ఉ॥ వానిగుణప్రవర్తనము; ♦ వానియనూనజనానురాగముల్
వానివిశేషశేముషియు; ♦ వానికళాకుశలత్వపాగ! యౌ
వ్వానికి నబ్బదంచుఁ బ్రభు♦వర్యుఁ డుదారరసజ్ఞుఁడౌటచే
వానిఁ బ్రధానిఁ జేసెను “ది♦వాన్” బిరుదమ్మొసఁగి సంతసమ్మునన్ 48

గీ॥ చిన్నజీతంబునం బ్ర♦వేశించి కొలఁది
కాలమేయయ్యు నతఁడు ము♦ఖ్యప్రధాని

యయ్యో నయ్యారె! యెయ్యెడ ♦ నైన విద్వ
లరయు నయ్యాల కిల నసా♦ధ్యమ్ముగలదె॥

క॥ బహుభాషాకోవిదులై
బహుగ్రంథవిరచితసుకవి♦వరులై హితుఁడుగా
మహిపతియుగా వినుతుల్ గని
రహహా! సామ్రాజ్యమన్న ♦ నదియేకద రా॥

పంచపాదిసీసము॥ కవులెల్లఁ గొనియాడఁ ♦ గాళిదాసకృతియ
మ్మాంధ్రీకరించి నా♦డౌర! రాజు
పారసీదేశంపు ♦ బాసలోనొకలక్ష
ణ గ్రంథమును వ్రాసి♦నాఁడు మంత్రి
సర్వజ్ఞుఁడై విక్ర♦మోర్వశీ యమ్మను
దృశ్యకావ్యముఁ దెని♦గించె రాజు
పటుసాహితిగా మృచ్ఛ♦కటికనాటకసార
మను గ్రంథమును వ్రాసె ♦ నతని మంత్రి
జిలిబిలిముద్దు ప♦ల్కులఁ దెనుంగున శకుం
తల రచించెను ప్ర♦మోదమున రాజు

గీ॥ అయరె! "సప్తభాషామంజ ♦ రి" యనుపేరఁ
దెలుఁగు నొకగ్రంథమును విర♦చించెమంత్రి
శారదాకృపాపాత్రు ♦ లా సరసు; లట్టి
రాజునకుమంత్రికే కద ♦ రా యశమ్ము?॥

వ॥ మఱియుఁ నొకప్పుడు మృత్యుంజయ నిశ్శంక భూపాలునిపై తద్దా
రులు కారణాంతరమునఁ దెచ్చిన యభియోగమ్మున నీయమాత్య
డెంతయుఁ బాటుపడి సామ్రాజ్యమ్ము ముక్కలుకాకుండ జయమ
నిచ్చి ప్రభునకర్పించె. పదంపడి నద్ధారుణీరమణు మరణ మయ్యె

నకుఁ గొంతకాలమ్ము విషాదదాయకమయ్యెఁ దద్భూపాలుని పౌత్త్రుండు నిజసామ్రాజ్య భారంబువహించి పితామహుని చందంబున నాసచివాగ్రిణింజేరఁదీసి పలువిధంబుల నేఁటికిని నాదరించుచుండె॥ 52

క॥ అవ్వేంకటేశ్వరుండిడె
నవ్వేంకటమంత్రి కిరువు ♦ రాత్మజులన్ దా
మువ్వుర పరసుకుమారుల
నవ్వంశమ్మెల్ల మిగుల ♦ నానందింపన్॥ 53

షష్ఠ్యంతములు.

గీ॥ అంగనం ద్వితీయాత్మజుం♦డై ; విశేష
శేముషీ శ్రీయుఁడై నుత♦శీలుఁడై ; సు
గుణగణాకరుఁడై ; బుధ♦జనుపచరితుఁ
డైన మన్మిత్త్రునకు సుగు♦ణాంబునిధికి॥ 54

గీ॥ సోదరులలీల మిత్త్రులఁ ♦ జూచువాఁడు
కవివరులె బాంధవులుగాఁగఁ ♦ గ్రాలువాఁడు
విబుధతతికి విధేయుఁడై ♦ వెలయువాఁడు
నైన మన్మిత్త్రునకు సుగు♦ణాంబునిధికి॥ 55

గీ॥ కవులదర్శించి, పాత్త్రముల్ ♦ గడనసేసి
బ్రహ్మస్ఫురినాంధ్ర భాషాభి♦వర్ధనీ స
మాజమునకొసఁగిన యభి♦మానచిత్తుఁ
డైన మన్మిత్త్రునకు సుగు♦ణాంబునిధికి॥ 56

గీ॥ పాలవెల్లిని జాబిల్లి ♦ లీలఁబుట్టి
దేవరాజాన్వయమ్మునఁ ♦ దేజరిల్లి
ఆంధ్రభాషాభిమాన యు♦తాంతరంగుఁ
డైన మన్మిత్త్రునకు సుగు♦ణాంబునిధికి॥ 57

గీ॥ రాజరాజిత వేంకట ♦ రాయమంత్రి
వరునకాత్మసంజాతుఁడై ♦ వన్నెకెక్కి
నట్టి వేంకట కృష్ణరా ♦ యాభిధానుఁ
డైన మన్మిత్రునకు సుగు ♦ ణాంబునిధికి॥

కథాప్రారంభము.

వ॥ అంకితమ్ముగ నాయొనర్పంబూనిన కృష్ణాకుమారియను మహాప్రబంధము
గథాక్రమ మెట్టిదనిన॥

సీ॥ ఒకవంక నేవేళ ♦ నకలంకముగ వెల్గు
దేశమా పంజాబు ♦ దేశ మొప్ప
ఒకప్రక్కఁ గడుఁగీర్తి ♦ నొందిరాజిల్లున
మ్మధ్యహిందూస్థాన ♦ మహిమదనర
ఒకయోర సౌందర్య ♦ మొనరార సాత్పురా
వింధ్యభూధరపఙ్క్తి ♦ వింతఁగొలుప
ఒకదిక్కున నరాతి ♦ నికరభీకరసింధు
గుజరాతిదేశముల్ ♦ గొమరుమిగుల

గీ। తారకావృత గగన మ ♦ ధ్యంబునందు
డంబుమీఱెడు చంద్రమం ♦ డలములీలఁ
బరగి, బుధసన్నుతాఖండ ♦ భరతఖండ
మందు రాజపుత్రస్థాన ♦ మంద మొందు॥

క॥ దీనినె హూణులు "రాజపు
టానా"యనియందు రరు ల ♦ వల్ వహియింప
న్యూనాఘు లెంద ఱుండఱో
యీ నేలన్మన్ననేలి ♦ రెంతయు వేడ్కన్॥

క॥ ఆత్తలము బలము శౌర్య ము
దాత్తతయుం జెప్పఁదరమె? ♦ తద్దేశమునం

జెత్తురిసెన్వొండేనియు
హుత్తనినన్ గాకిసైత ♦ మొందదుభీతిన్॥ 61

గీ॥ పిఱికిపందల నెల్లక ♦ వెలికిఁదోలె
నెల్లరణవీర వరులచే ♦ నుల్లసిల్లె
దేశచరిత్రములందునఁ ♦ దేజరిల్లెఁ
బుడమి రాజపుత్రస్థాన ♦ పుణ్యమేమొ॥ 62

వ॥ ఇట్లెల్లకాలంబులం దేజరిల్లుచు సకలరిపుభీకర నికర జన్మస్థానమ్మగు రా
జపుత్ర స్థానమ్మునం బెక్కు దేశమ్ము లలరారు॥ 63

మ॥ కలదేశమ్ముల మూఁక కెల్ల నొసటం ♦ గస్తూరి చిహ్నమ్ము దీ
నులకున్ వేలుపుటావు, ధర్మమునకుం♦దున్ రామరాజ్యమ్ము, భూ
పులకున్ నోములపంట, భూరమణికి ♦ న్ముత్యాల హారమ్ము, స
న్నులకు న్వెన్నెల, యై యశమ్మునడచె ♦ న్మేవాడదేశమ్మహా॥ 64

చ॥ కుదురుగ నెల్లెడంగలుగు ♦ కోటల కేలికసానియై, లస
ద్విదితయశమ్ము సంగ శ్రిత♦దీనజనాళికిఁ దానుదానియై
మదిగఁ జరాగ్ని ధామమయి, ♦ మానుగ దానికి రాజధానియై
యుదయపురమ్ము వెల్గు శర♦ణో! యని శత్రులుఘోష పెట్టఁగాన్॥ 65

సీ॥ అరికులాభేద్యమ్ము ♦ లగుకోటబురుజులా
నింగికిం గనులఁ గా♦నంగవలయు
టిహినాతుపాకీ ఫి♦రంగుల రంగులా!
పరుతెన్మిదామహల్ ♦ బాగవలయు
స్త్రీసతో నారాజ♦పీఠలబారులా!
యేరైన జోహారు ♦ లిడగవలయు
పటుఖడ్గపాణులౌ ♦ ఘోరాజమానులా!
కనిగుండెలం బాదు♦కొనఁగవలయు॥

గీ॥ చారువిభ్రాజితోన్నత ♦ సౌధరాజ
మండలంబా సుధాకర♦మండలంబు
తన్నగరము నుతింపంగ ♦ నెన్ను వాఁడు
వేయునోళ్లను ధరియించి ♦ వెలసెలయము॥

సీ॥ అరులన్న పేర్విన్న ♦ నమ్మయగ్గాలిలో
బాలుఁడైనం గర♦వాలమూను
రాజభక్తి యటన్న ♦ నైజగుణంబౌటఁ
బరిచారకుండైనఁ ♦ బ్రాణమిచ్చు
శరణన్న రిపునైనఁ ♦ గరుణనేలుటయన్నఁ
బ్రతిరాజపుత్రుఁడున్ ♦ బయలుదేరు
ఉత్సాహమెంచి ప♦రోపకారంబన్నఁ
గడఁగి యెవ్వండేని ♦ నడుముఁగట్టు

గీ॥ మోసములుసున్న ; చోరత్వ♦ములు హుళక్కి
ఖలజనులులేరు ; భీరువుల్ ♦ గానరారు
చదువులకు సాములకు మేటి ♦ సంపదలకు
బాపురే ! యీపురం బలకా♦పురంబు॥

గీ॥ పౌరుషంబే వహించెను ♦ పౌరుషమును
శౌర్యమే తాను సరిలేని ♦ శౌర్యమూనె
కఱవుకఱవయ్యెఁ గలిమికే ♦ కలిమిగలిగె
లీలనాపురమందు నా ♦ కాలమందు॥

మ॥ పిరితోఁబూనిన బాంధవంబును ; మహా ♦ క్షీరాబ్ధియోనాఁగ ను
స్థిరమౌ పాడియు ; శుభ్రమైనయశమున్ ♦ జెల్వౌ తనూకాంతియున్
పరుసంబుల్కలయందుఁ గారుసుధయున్ ♦ భావింప నాయూరి నుఁ
దరులౌ రాజులు రాజులేయని కదున్ ♦ వాదింపవచ్చుంగదా॥

గీ॥ అక్కజంబయ్యె ! నూటికి ♦ నొక్కఁడైనఁ
బరధనాసక్తిఁగల్గిన ♦ వాఁడులేడు
అక్కజంబయ్యె ! నూటికి ♦ నొక్కఁడైనఁ
[illegible]నాసక్తి గల్గి ♦ వాఁడులేడు॥ 70

గీ॥ తన్నగరలక్ష్మి తనువుపైఁ ♦ దాల్చునట్టి
“యేడువారాలనగ” లన ♦ నింపుమీరఁ
బలువిధమ్ముల సోయగ♦మ్ములు జెలంగ
ఘనతఁ జెందరె ! తత్పురాం♦గన లయారె॥ 71

సీ॥ మానభంగముఁ జెందెఁ ♦ గాని యహల్య యా
పురకామినులతోడఁ ♦ బోలవచ్చు
సకళంకుఁ డయ్యె నా ♦ చందురుండు గాని, త
త్పురసతీముఖములఁ ♦ బోలవచ్చు
వెలయురంభాదులు ♦ వేశ్యలుగాని, యా
పురినారులను గొంతఁ ♦ బోలవచ్చు
అస్థిరకర్ములుగాని ♦ యలలారుమెఱుము లా
పురితరుణులకాంతిఁ ♦ బోలవచ్చు

గీ॥ రూపములటుంచి సుగుణముల్ ♦ రూఢిఁ జేసి
యచ్చెలులవర్తనమ్మును ♦ మెచ్చవచ్చు
ఏటికీశ్రమ ? వారికి ♦ సాటివచ్చు
బోటులేలేరు లేరని ♦ సాటవచ్చు॥ 72

చ॥ స్థిరతరపౌరుషంబు గుణ♦శీలము లించుక తక్కువైనచో
నరయక తన్వరింప నతఁ ♦ డాయమరేంద్రుని బిడ్డఁడైనఁ ద
త్పురమున రాచకన్నె మొగ♦మున్ బయికెత్తదదేమొ, యింతకున్
బురుషునిభాగ్యమున్ జిగుబుఁ♦బోడిమనమ్ము గ్రహింపవచ్చునే ? ॥ 73

మ॥ ప్రతిరాజాంగనయుం బతివ్రతయె ! లో♦పంబింతలే దైన సం
తతమా రాజుల కీర్తి కాంతయె కడుఁ ♦ జారత్వముఁ బూని తా
నతిమోదమ్మున దేశదేశముల యం♦దా నాఁడు నీనాఁడు నొ
క్క తెఱంగొప్పఁ జరించుచుండె నదిరా ♦ కాల్గాలుమార్గాలమై॥

క॥ అదియట్లుండ నయోధ్యాపురంబు రాజధానిగాఁ జేసికొని సుగుణ
రాక్రమోపేతులగు రాకుమారు లెందఱెందఱో పూర్వమ్మున మే
మ్మకలంకమ్ముగఁ బాలించి రారాజపుంగవులలో॥

మ॥ పృథివిందానొక కొంతకాలమెట్టులో ♦ మేవాడఁ బాలించి ; య
పదునేడ్వందల డెబ్బదెన్మిదగు య♦బ్దంబందు మైఁ బాసి; వే
డ్క గదివింజేరిన యాహమీరునకు నొ♦క్కండేనిఁ బుత్రుండులే
మి దదీయానుజుఁ డెక్కె గద్దియపయి ♦ స్మేవాడభూపాలుఁడై॥

వ॥ భీమసింగాఖ్యం బెలంగు నాబాలుం డెనిమిదేఁడుల ప్రాయమ్మున నే
భారంబు వహింపవలసివచ్చుటం జేసి సకల సుగుణోపేతయగు నా
తకుమారుని బేరఁ దానే రాజ్యాంగవిషయమ్ములఁ జక్కఁజేసి పరిష
చుండె. ఆబాలుండు సుగుణరూప సంపన్నుండై దినదినప్రవర్ధమ
యొల్లరకల్లానముద్దుగఁ బెరుగుచుఁ గొంతకాలమ్మునకు॥

సీ॥ మఖములంగరకాల్ద ♦ మాపైనఘాజ్జుమాల్
దొడిగి మేల్గిరజాలు ♦ దుస్తు నేర్చె
గుఱ్ఱాలపై షికా♦ర్గోరి బయల్దేరి
యందందుఁ బందెంబు ♦ లాడ నేర్చె
వాడికోలలఁబూని ♦ తోడిబాలురఁగూడి
యాటవులకేగి వే♦టాడ నేర్చె
ప్రతిదినంబేమి కా♦రణమున నోకాని
యాశామసీమల ♦ కరుగ నేర్చె

రాకుమారుం డొకింత ప♦రాకులేక
విద్దెలన్నియు గురువుల ♦ యొద్ద నేర్చె
అంటరానట్టి యలరుల ♦ వింటివాఁడు
కలఁడనెడు సంగతిం గూడఁ ♦ గడకు నేర్చె॥ 78

గీ॥ పట్టభద్రుఁడై సామ్రాజ్య ♦ భారమూని
తనకు విశ్రమ మొసఁగును ♦ దనయుఁడనుచు
నుల్లమున వారిజనయిత్రి ♦ యుల్లసిల్లె
కొడుకు మేలెకదా తల్లి ♦ గోరుచుండు॥ 79

వ॥ అట్లు సంతసించి యౌవనప్రాప్తుఁడైన కుమారునకు వైవాహికం బొనర్ప నిశ్చయించి యమ్మేవాడదేశంబునం గల రాచకన్నియల చిత్రపటంబులఁ దెప్పించి కుమారునకుం జూపి యందు వానిహృదయమ్మున కెక్కిన సుందరాంగి నెఱింగి స్వమతాచారానుసారమ్ముగా శుభముహూర్తంబున నందనునకుం బాణిగ్రహణోత్సవము మహోత్సాహమ్మునఁ గావించె. పదంపడి యాభీమసింగు తనకామినియందు బద్ధానురాగుండై యామెతో ననవరతముఁ గాలముఁ బుచ్చుచుండె మఱియు॥ 80

మ॥ తనయారామమునన్ రసాలముల మ♦ధ్యంగల్గు సౌధమ్మునం
దున బంగారుకవాచి మంచముపయి♦న్జొక్కింపుఁ బూపాన్పునన్
దనకాంతామణితోడ నిత్యమును మో♦దంబొంది యారాజు మిం
చినవేడ్కన్ దనయింటికుక్కనొనరిం♦చె న్మన్మథుం బాపురే॥ 81

చ॥ వనమున సంచరించునెడ ♦ వల్లకి మీటుచుఁ బాడునపుడున్
వనమున సంచరించునెడ ♦ వాసిగనుయ్యాల లూగునప్పుడున్
వనమున సంచరించునెడ ♦ వారుణమ్మును వీడియుండఁ గం
దున దలపోయ నూతన సు♦ధూపరులిల్లెకదా జగమ్మునన్॥ 82

సీ॥ చతురంగబలములఁ ♦ జక్కఁజేయుట మాని
యతివతోఁ జదరంగ ♦ మాడఁబూనె

సాటిబాలకులతోఁ ♦ బాటు విద్దెలమాని
ముద్దియచెక్కిళ్ళ ♦ ముద్దులానె
పనిఁబూని తనశాస్త్ర ♦ పఠనంబు నటుమాని
యబలతో సయ్యాట ♦ లాడఁబూనె
సఖులతో నక్కటా ♦ పయిరు పోవుటమాని
రమణితో వనవిహా♦రమ్ము నూనె॥

గీ॥ సాఁసోదరసుకుమార ♦ సరసకుసుమ
శరవిముద్రిత మానస ♦ సరసిజుఁడయి
పరిజను రాజ్యముం దల్లిని ♦ బాగునోగు
నన్ని మరచెను గడకు మో♦హాబ్ధినడఁగి॥

చ॥ గురుతరరాజ్యమెల్ల నిఁకఁ ♦ గూరిమినేలుకుమార యంచుఁ దా
మటిమటి తల్లి యెంత బ్రతి♦మాలినఁ "దొందరయేటికే" యనుఁ
"సరె"యను"రేపుమాపు"నను ♦ సారెసుసారెకు రాకుమారుఁడ
య్యారె! నిజరాజ్యమెంత విప♦మాయెనో? యింతకు మోహమేక దా

వ॥ ఇట్లనిశమ్మును మోహపిశాచావేశ పరవశుండై కాలమ్ముఁబుచ్చు న
రుని వర్తనంబల్లనల్లనం దల్లియొతింగి యొక్కనాఁడేకాంతంబునం గ
డి నిజసౌధాంతరకాంతా సమన్వితే కాంతుం డగు రాకుమారుని
యిట్లనియె॥

శా॥ లేరా నాయన రాకుమారకులు? నీ ♦ లీలన్సతీలోలురై-
నారా? రాజులధర్మముల్విడిచియు♦న్నారా? సతుల్వారికిఁ
లేరా? రాజ్యములన్త్యజించిరట రా? ♦ నీకర్మమేమందురా?
యేరా? నీగతి రాచబిడ్డఁడవు తం♦డ్రీ! నింసపాలౌదురా?॥

ఉ॥ నాయన! పెద్దవాఁడనయి♦నాడవు, విద్దెలనేర్చినాడవు, విం
కీయవనిఁ భరింపఁగల ♦ వీవని నేనమకొంచునుండఁ బు

తా! యడియాసలయ్యెఁగద♦రా? విను తొంబదియేండ్ల తొక్కునై
యీయిల నెంతకాలమిటు ♦ లేలెదరా? తలపోయవేమిరా?॥ 87

కం॥ అద్దాలనున్నయప్పుడె
ఓడ్డఁడుఓడ్డండు గాని, ♦ పిమ్మటమీసాల్
గడ్డాల్వచ్చిన ఓడ్డఁడు
ఓడ్డండే? యైన నన్ను ♦ విను మొక్కింతన్॥ 88

కం॥ నాయన! యేమందును? మీ
నాయనయే బ్రతికియుండి♦నన్ నీవిటు ల
న్యాయపు పనులెన్నండును
జేయుదువటరా కుమార! ♦ చెప్పుమునీవే॥ 89

చం॥ మునుపటిలీల నిన్నపరఁ♦బోయెడుదానను కానుగాని, నీ
పనులకు నెందునడ్డముగ ♦ వచ్చెడుదానను కానుగాని, నీ
కనయము బుద్ధిఁజెప్పఁగల ♦ యంతటిదానను కానుగాని, నం
దన! నినుఁ గన్నతల్లినిగ♦దా! వినుమా యభిమానము నీకుఁగల్గినన్॥ 90

గీ॥ పెండ్లియాడుట యాదిగాఁ ♦ పెడమొగమ్ముఁ
బెట్టితివి రాజ్యమన నోయి ♦ చిట్టికన్న!
యెట్టిచెట్టలుమూడునో ♦ యేమనందు?
నకట! మేవాడరాజ్యమే ♦ మగునొ కడకు॥ 91

చం। పొరిఁబొరి రాచవారు నిను ♦ బుద్ధివిహీనునిఁ గాఁదలంతు రీ
కరణిమెలంగితేని గొడు♦కా! యపకీర్తికిఁ బాలుగాకుమా
యరుగుము సత్పథంబున! ర♦మంతయు సౌఖ్యముగల్గదయ్యె! హా!
యిరువదియైదు వత్సరము ♦ లేగిన నంసనుఁడున్న తల్లికిన్॥ 92

శా। నాకాచేవతొలంగిపోయెఁ దనువు♦న్ గ్రాఁగెఁ, జత్వారముల్
జేకూరెంగద! యెంతకాలమెయిటుల్ ♦ జీవింప, నేమూలనో

నాకర్మంబునఁ గూరుచుండి, మదినీ ♦ న్నాల్గైదు నాళ్ళైన రా
మా! కృష్ణా! యనునట్టి భాగ్యమిఁక లే♦దా నాకయో బాలకా॥

మ॥ నవరా పౌరులుగూడి నీనవతి వి♦న్నంగన్న, హా చెంగటన్
జవరాలుండినఁ దల్లి భూతములలె ♦ న్గాన్పించునా? నందనా!
యవివేకాళికిఁ జెల్లెఁగాక గుణవి♦ద్యాభూషణుండైనభూ
వరమాసమ్ములుమోసికన్న కొమరుం♦డా యిట్లుకావించుటల్॥

గీ॥ రాజ్యమేలుటయందు ని♦ర్లక్ష్యమూని
మందుఁడై యెందులోన నా♦మాటవినక
పేరును బ్రతిష్ఠలేకయే ♦ పౌరులెల్ల
నీ! యనమన హామీరుండు ♦ చెడడెకడకు॥

ఉ॥ అన్న తెరంగునన్ జెడకు ♦ మన్న! మహాత్ములతోఁ బ్రవనింకఁ బో
మ్మన్న! నృపాలురందు యశ ♦ మందఁబ్రయత్నముసేయుమన్న! గ
చిన్నతనంపుఁ జేష్టలఁ ద్య♦జింపఁగదన్న! జనాళి నేలరో
యన్న! శ్రమమ్ముఁ దీర్చిదయ ♦ నారయుమన్న! ననుం గుమారకా॥

గీ॥ అనుచుఁ బట్టాభిషేకార్హుఁ ♦ డైవతన కు
మారుఁ బసిబిడ్డగానెంచి ♦ మాతృదేవి
యెన్నియోనీతులంబల్కె; ♦ నిట్లె తనయుఁ
డెంతివాఁడైనఁ దనతల్లి ♦ కింతవాఁడె॥

గీ॥ చాలబోధించి సుతు గిర♦జాలుదువ్వి
యతఁడుమొక్కంగ దీవించి ♦ యామెవానిఁ
బంచి, కోడలి నేమొ రా♦వించెనౌర!
మ్మ మసలివారిని చాదస్త♦ము విడదుగద?॥

గీ॥ అత్తగారేల పిలచెనో ♦ యనుచుఁజెలిమి
కత్తెనడుగుచుఁ దా భయా♦యత్తయగుచు

రాచకొమరుఁ డిచ్చునొ పంపకొనిపోవునొ ॥
తగువాఁడవు నయితివి పెనుమానినికి ॥

రాచ కొమరుని ♦ మరాళగమన
యల్లనల్లనఁజనుదెంచె ♦ నత్తకడకు॥ 99

వ॥ అట్లువచ్చిన యమ్మత్తకాసినిం జేరఁజీరి కుశలమ్మడిగి సాదరమ్ముగ నా ప్రౌఢాంగన యిట్లనియె. 100

గీ॥ కలదొక రహస్యమది నేను ♦ దెలుపవలయుఁ
గాన రావించితిని మంద♦యాన ! నిన్ను
వినుగుఁజెందక వినుమ! యీ ♦ ముసలిదాని
గోడచే మేమని నీవను ♦ కొనకుమమ్మ॥ 101

వ॥ వెలదిరో ! నీమగండు నినుఁ ♦ బెండిలియాడిన నాఁటనుండియుఁ
గలనయినం దలంపఁడు సుఖప్రద మైన స్వరాజ్యధర్మముల్
పలువురు రాట్కుమారకులు ♦ పాలనసేయరె యీమహీతలం
బలఘుతరప్రకీర్తిఁ గన♦రా ? యిటుసోమరులై రె కోడలా॥ 102

చ॥ మగనిని జీరకొంగునను ♦ మానిని దా ముడివేసికొంచు నెం
దుఁగదల నీయదో పతోయని ♦ తొల్త నె యయ్యపనింద నీకుయిల్
దగ జనియించుఁగాన వని♦తా ! పలుకాడితి నింతపట్టు ; నా
కగపడదేయుపాయ మిక ♦టా! యిఁకనేమి తలంచుకొందునో ?॥ 103

వ॥ పలువురు పల్విధంబులను ♦ బల్కెదరంగన ! తల్లిమప్పినన్
గలిగెను వానికీచెడు గుణంబని కొందఱునందు ; రెట్టులన్
దలఁపఁగ నీకునాకును గ♦దా యపకీర్తి జనించు? నోటికిన్
దలుపును ద్వారబంధమును ♦ తామరసాక్షిరో ! యేరికున్న వే ?॥ 104


మ॥ ఇదినీరాజ్యము ; నీమగండతఁడు ; మీ♦రేలీలవర్తింతురో
యదినాకేల ? బలంబుతగ్గెనిఁక రా♦జ్యంబేల నేఁగాల ; నీ
వు దయంజూచుచుఁ బట్టెడన్నమిడి నన్ ♦ బోషించినంజాలు ; నో
ముదితా ! నాకిఁక నేమికావలయు ? నే ♦ బోధింప మీ రల్పులే?॥ 105

చ॥ మగఁడొకవేళ నింద్యమగు ♦ మార్గమునం బడియుండెనేని ? య
మ్మగనిని మంచిదారికెటొ ♦ మార్పఁ బ్రయత్నము సేయుచుండుట
వానికిఁ గృహిణీటు ననుమానము లేకిటు లంటివమ్మ యో
మగువ! మఱొక్క తీరునను ♦ మానసమందుఁ దలంపఁ బోకుమా॥

క॥ మనరాజపుత్రికులమున
జనియించిన యాడువాండ్రు ♦ సంగతులెల్లన్
మనమునఁ దెలిపోసినచోఁ
మనకే యాశ్చర్యమగును ♦ మదగజగమనా!॥


ఉ॥ కావున నోయంగనా! నీవునుం గీర్తిగౌరవం దలంచితేని నీమగని
రునిఁ జేయుమని బోధించి యమ్మందయానకు సెలవొసంగె॥

క॥ మానితగుణాధారేయా!
జ్ఞానాలయ! యనుపమాన ♦ సదమలహృదయా!
నానావిబుధవిధేయా!
శ్రీనిలయా! దేవరాజు ♦ కృష్ణారాయా!॥





కృష్ణాకుమారి.



ద్వితీయాశ్వాసము.

మ॥ నినుఁజూడం గవురేగుదెంచి రరుగో ♦ నీమందిరద్వారమం
దున నీకైయటు వేచియుండిరని మి♦త్రుల్ దెల్పిన న్నీమనం
బున బంగారపుఁ గొండనెక్కినగతిన్ ♦ మోదించి యాచోటికిం
జని వారిం గృపనేలు వృత్తిగల కృ♦ష్ణారాయ ! యాలింపుమా॥ 110

గీ॥ అమ్మచెప్పిననీతుల ♦ నరసి పిదపఁ
గొమ్మచెప్పిననీతులఁ ♦ గూడనరసి
కొంతలజ్జనడి పిదపఁ ♦ గొంత తెలివిఁ
గాంచి తన యవివేకమ్ము ♦ నెంచియెంచి॥ 111

వ॥ ఆభీమసింగు తనమనంబున విషాదమూని॥ 112

మ॥ జననంబొందితి క్షత్రియాన్వయమునన్ ♦ సర్వంసహాపాలనం
బునకున్ సిద్ధుఁడనైతి నిట్టియెడ నే ♦ మోహాంబుధిన్మగ్నుటన్
ననుఁ జీవాట్లనుబెట్టినారు మిగులన్ ♦ మాయమ్మయు న్గొమ్మయున్
వనితల్ బుద్ధులఁ జెప్పఁగావలసె నా ♦ ప్రారబ్ధకర్మంబునన్॥ 113

మ॥ అటుగాకున్న సమస్తమేలఁగల ప్రా♦యంబందు నేనుండి ; య
క్కట ! కాలంబువృథాయొనర్చికరయె వీ♦కం గద్దియంజేరి, సం
కటముల్ బాపి జనాళినేలునెడ నా ♦ కంజాక్షియుందల్లి న
న్నిటునిందింతురె ? యెన్నఁడైన నని♦ర్దే యీనిష్ఠురోక్తుల్ ననున్॥ 114

మ॥ ననునిందించిన సద్గుణాంబునిధియౌ ♦ నాతల్లియందేమి, తా
ననునిందించిన సద్గుణాంబునిధియౌ ♦ నాభార్యయందేమి, నేఁ
గన నేదోషము ; నెల్లదోషగుణముల్ ♦ గన్పట్టునీయందె యో
మనమా ! వైళమలెమ్మ ! రాజులము గా♦మా? రాజ్యమింకేలు

మ॥ జనమా నిందలపాలు సేయుఁ ; యశమా ♦ సర్వమ్ము క్షీణించు ;
ధనమా శత్రులచేతఁజిక్కు ; నృపులా ♦ దౌర్గ[illegible]డాయంద
న్వినుమా! రాజ్యము నాశనంబగునుమా! ♦ నీమానమాపోవు నో
మనమా ! వైళమలెమ్మ ! రాజులము గా♦మా? రాజ్యమింకేలుః

మ॥ అనుమా భూతల మింక నేలెదని య ♦ య్యబ్జాక్షితోఁ దల్లితో
ననుమా తప్పులు సైపుఁడీయనుచు న♦య్యబ్జాక్షితోఁ దల్లితో
ననుమా యాగ్రహ మూనరాదనుచు న ♦ య్యబ్జాక్షితోఁ దల్లితో
మనమా ! వైళమలెమ్మ ! రాజులము గా♦మా? రాజ్యమింకేలువ

మ॥ వినమా పూర్వ నృపాలవర్తనములన్ ♦ వేమార్లు వేనోళ్లలోఁ
గనమా ప్రస్తుతమున్నభూమి పతులం ♦ గన్నార మేవాడలో
ననుమానమ్ము వహించె దీవకట ! రా♦జ్యంబన్నఁబోఁగాలమా
మనమా ! వైళమలెమ్మ రాజులము గా♦మా? రాజ్యమింకేలుమా!

మ॥ చనుమా సైన్యయుతమ్ముగా రిపుల శ♦స్త్రశ్రేణిమర్దింపుమా !
కనుమా ప్రాణముకన్న మానమును; లో♦కంబందునన్ ధర్మవ
ర్తనమే నీకు జయంబొసంగునుసుమా ? ♦ రావేల సందేహమా ?
మనమా ! వైళమలెమ్మ ! రాజులము గా♦మా? రాజ్యమింకేలుమ

వ॥ అనియిట్లు కొంతవడి వితర్కించి గతజలసేతుబంధనం బేలయని త,
నం గడకు ధైర్యమూని తనతల్లి యాజ్ఞానుసారంబుగ నాభీమునికి
సుదినంబున విధ్యుక్తవిధానంబుగఁ బట్టాభిషేకంబుఁ జేసికొనియు॥

గీ॥ ఆత్మజునకెల్ల రాజ్యంబు ♦ నప్పఁజెప్పి
తల్లియానందమొందెను ♦ నుల్లమందు ;

రాకుమారుఁడు పెడదారిఁ ♦ బోక న్యాయ
లీల సామ్రాజ్యమంతయు ♦ నేలఁదొడఁగె॥ 121
వ॥ ఇట్లు కాలమ్ముఁ గడుపుచుండఁ గొన్నినాళ్ళ కాభీమసింగు నంగన॥ 122
గీ॥ నిత్యమును దేహబలము క్షీ♦ణించుచుండఁ
గ్రమముగా స్రుక్కఁదొడఁగె నా ♦ కమలవదన
మొదటఁ గొంతయరిష్టమ్ముఁ ♦ బొందు టరయఁ
గుదకు గొప్పలాభంబుఁ జెం♦దుటకుఁగాదె ? ॥ 123
గీ॥ చూచువారలు దమలోనఁ ♦ జో[illegible]
బసిడిచాయలఁ గేరు నా ♦ పడతి మేనఁ
గ్రిక్కునన్ మీరె శోభన ♦ కాంతులౌర !
పాలిఁయిపయింగ్రాగు క్షీరంబు ♦ పొంగునట్లు॥ 124
గీ॥ అంతకంతకు నాయాస ♦ మధికమయ్యె
నన్నమరుచియై చెఱుఁదిండి ♦ నాశవొడమె
కడకుఁ గూర్చుండిలేచుట ♦ కష్టమయ్యె
గర్భ మతిదుర్భరంబాటఁ ♦ గాంతకౌర !॥ 125
గీ॥ అంగముల్ సన్నగిల్లె ; మ♦ధ్యంబుబలసెఁ
గుంతలవితాన కాంతియుఁ ♦ గొంతమీరె
నెన్నఁడెఱుఁగని జడత న ♦ య్యింతిపూనె
నతివపాలిండ్లు సార్థకా♦ఖ్యన్వహించె॥ 126
సీ॥ పను లేమి సేయకు ♦ వనజాననా! నీకు
నాయాస ముదయించు ♦ ననుచు నొకతె
కూఁతు రేపుట్టినఁ ♦ గొమ్మరో! నీవు నా
తనయుండ కిచ్చెదే ♦ యనుచునొకతె
ఎవరిపేరం బిల్చె♦దే పుట్టుబిడ్డ నో
యలికులకుంతలా! ♦ యనుచు నొకతె

పట్టంపురాణివే ♦ పడతికైనను నీ వ
హైశ్వర్యమబ్బునే ♦ యనుచు నొకతె॥
గీ॥ ఇన్నినాళ్ళును నాకూఁతు ♦ నెత్తి ముద్దు
లాడు నీవిఁక దరిఁజేర్చ ♦ వనుచు నొకతె
పలువిధంబుల నాగర్భ♦పతినిఁ జెలులు
గూడి పరియాచకమ్ముల ♦ నాడుచుండి॥
వ॥ ఇట్లుండ నొకనాఁటి యుదయమ్మున॥
గీ॥ చెలిమికత్తెలు ముచ్చటల్ ♦ సలుపుచుండఁ
జేరి పరిచారికల్ పనుల్ ♦ సేయుచుండ
మలయమారుత మొకవంకఁ ♦ జెలువుఁ గొలుప
మందయాన వినోదంబు ♦ నొందుచుండె॥
ఆ॥ వె॥ కూరుచుండినట్టి కూర్చుండి ♦ జెలులతోఁ
జెలియలార! నేను ♦ జెప్పఁజాల
గర్భమందదేమొ ♦ దుర్భరమ్ముగుబాధ
పుట్టెనమ్మ! యింక ♦ నెట్టులోర్తు॥
గీ॥ కడుపునందొక శూలమ్ముఁ ♦ బొడిచినట్లు
చుఱుకు చుఱుకునఁ బలుపోట్లు ♦ చూపఁదొడఁగె
వేగఁజని మంత్రసానినిఁ ♦ బిలువరమ్మ
ప్రసవమగునంచు నెంచెద ♦ రమణులార॥
కం॥ అనిపలుకఁగ నాపలుకులు
విని వెలఁదులు సంభ్రమంబు ♦ భీతియులోనం
బెనఁగొన నొసరిచి రపుడా
వనితకు నుపచారవిధులు ♦ వలసినయటులన్॥
క॥ తలచూ! యన నేనోర్వఁగఁ
గలనా? యన నింకబ్రతుకఁ♦గలనా? యన నొ

చెలులారా! రారే యన
వెలఁదికి జనియించెఁ బ్రసవ♦వేదనలంతన్॥ 133

సీ॥ సతులెల్లరుంగర్భ ♦ వతివై తివేయన్న
నదియేమొ యనుకొంటి ♦ నాత్మలోన
సుదతులెల్లరునీకు ♦ సుతుఁడు గల్గునటన్న
నదియేమొ యనుకొంటి ♦ నాత్మలోన
మగవానిఁగనుమని ♦ మాయత్తగారన్న
నదియేమొ యనుకొంటి ♦ నాత్మలోన
చెలులెల్లరుంగూడి ♦ నెలలునిండెనటన్న
నదియేమొ యనుకొంటి ♦ నాత్మలోన॥

గీ॥ ప్రసవమగు నాల్గునాళ్ళలో♦పలనె యంచు
నందరన నేమొ యనుకొంటి ♦ నాత్మలోన
నని సతీమణి రోదనం ♦ బాచరించెఁ
బ్రసవవేదన లోర్వ నె♦వ్వతె తరంబు?॥ 134

సీ॥ ఇంతలోఁజాలు నిం ♦ కేడుప కోయమ్మ
యాయాసమధికమా ♦ యనుచునొకతె
యిందిరమిందుండ ♦ నెందుకే వగచెదు
క్షణముమాత్రము తాళు ♦ మనుచునొకతె
యింతమాత్రమునకె ♦ యింతగావగచిన
వనితలు నవ్వరా ♦ యనుచునొకతె
రమణిరో! బిడ్డలూ♦రక వత్తురే మన
కతిదుర్లభంబగు ♦ ననుచునొకతె॥

గీ॥ ప్రసవవేదన లెఱుఁగిన♦వారెయయ్యుఁ
బ్రసవవేదన లెఱుఁగని♦వారివోలె

బ్రసవవేదన పాలయి ♦ బాధపడెడు
కాంత నాకాంత లోదార్పc ♦ గడcగిరపుడు||

గీ|| “కాంత! పదిమందిబిడ్డలc ♦ గాంచినార
మింతగా రవ్వసేయుట ♦ యెఱుcగమమ్మ
చాలునే నోరుమూయవే ♦ బాల!” యనుచుc
బలికె నొకగడసరి ముదు♦సలినెలంత||

గీ|| “మొన్న మాతోటికోడలి♦యన్నగారి
రెండవకుమార్తె మరదలు ♦ రెండునాళ్ళు
పురుడురాక మహాబాధc ♦ బొందెనమ్మ!
అక్కరో!” యని యొక్క పే♦రక్క పలికె||

గీ|| “ఏమిచోద్యమె? మా పెద♦మామగారి
తమ్మునికుమార్తె కోడలు; ♦ దగ్గఱcగల
యతివలకె తెలియకుండ నీ♦ళ్ళాడలేదె
బాలరో!” యనియొక్క యి♦ల్లాలుపలికె||

గీ|| “నెలcత! యిప్పుడు శ్రీరంగ ♦ నీతులాడc
గలము; మనకె యీదురవస్థ ♦ గలిగినపుడు
కుయ్యొ మొఱ్ఱోయటంచును ♦ గూయమె” యని
జాణతనమెఱిcగిన యొక ♦ చానపలికె||

వ|| ఇట్లయ్యంగనలెల్ల రయ్యంగనామణి నోదార్చుచుc దమలోc దాము
విధమ్ముల సంభాషించుకొనుచు నున్నయెడ||

సీ|| పదునేడునూర్లతోం♦బదిరెండు మార్చియా
రవ తేది సోమవా♦రమునc బగలు
పదిరెండుగంటల♦పైనెనిమిది నిమ
సములకుc గ్రహము లు♦చ్చస్థములయి

రాజిల్లుమండ వి♦భ్రాజితుండయి గురుం
డలచందురునితోడఁ ♦ గలసిమెలఁగ
నినుఁడు మేషంబునం ♦ దెసఁగఁ బునర్వసు
నవమినిఁ గటకల♦గ్నంబునందు

గీ॥ చంచరీకాల కవితాన ♦ సకలసుగుణ
గణ్య, యయ్యసామాన్య లా♦వణ్యధన్య
భీమసింగుని యిల్లాలు ♦ ప్రేమతోడ
నాఁడుబిడ్డనుగనెఁ జెలంగ్ ♦ హర్ష మొంద॥ 141

కం॥ తనకుం బుత్రికపుట్టిన
దనువార్తను నాలకించి ♦ యానందపయో
ధినిఁదేలి తత్క్షణమ బ్రా
హ్మణులకు దానంబులొసఁగె ♦ నవనీశుఁడొగిన్॥ 142

వ॥ మఱియు భీమసింగు జ్యోతిషశాస్త్ర విశారదుల రావించి జాతకములువ్రా
య నియోగించిన నమ్మహనీయు లప్పుడు॥ 143

చ॥ కనులనుమూసి, వ్రేళ్ళఁ గుతు♦కమ్మున లెక్కిడి; రాసులన్నియున్
గనుఁగొని యీనెలంత మను ♦ నాలుగుపాతిక లేగుదాఁక; స
ద్గుణనిధి సుందరాంగుఁడు స♦మంతిత వీరుఁడు భర్తయౌ; నుతుం
గనునొకనిం గుమారితెలుఁ ♦ గల్గుమురంచును ... రెల్లరున్॥ 144

గీ॥ అంతిరయేకాని ... స్వ♦తాంత మెల్ల
నిక్కమిదియని తెల్పలే ♦ రొక్కఁడైన
రాజు నాశ్రయించిన వాని ♦ నైజమిదియ
ధనపిశాచముం గెల్వ నె♦వ్వని తరమ్ము?॥ 145

గీ॥ చేయవలసిన పనులెల్లఁ ♦ జేసిచేసి
యచట పురటాలి కఖిలసౌ♦ఖ్యముల నొసఁగి

పదివినంబుల పురుడు నా ♦ నుదతులపుడు
తీరిచిరి దేవి మోదాబ్ధిఁ ♦ దేలునట్లు॥

గీ॥ జో! సుగుణరాశి! మాచిన్ని ♦ సుందరాంగి!
జో! నృపాలాత్మజా! మహా ♦ శూరవంశ!
జో! రమాదేవి! యంచు స ♦ న్నారులెల్ల
బాల నుయ్యాల నిడి జోలఁ ♦ బాడిరంత॥

వ॥ తల్లిదండ్రులును దక్కటివారును ద్రుపదరాజున కపురూపంబుగ జని పాంచాలి నామంబిడుట శ్రీయస్కరమ్మని యెంచి యబ్బాలకుఁ యను నామంబిడి యెల్లరు నల్లారుముద్దుగఁ బెంచుచుండిరంత॥

గీ॥ వదనలావణ్య గరిమంబు, ♦ వారిజములఁ
గేరు చేరెడు కండ్లు ; శ ♦ రీర కాంతిఁ
గల కుమార్తెను బడసినం ♦ దులకుఁ దల్లి
కాంచుసంతోష మింతింత ♦ కాదయారె !

సీ॥ పసుపునూనెయు రాసి ♦ పసరుఁగన్నులనేసి
కోరి గోర్వెచ్చని ♦ నీరువోసి
మేనెల్లఁ బొడిబట్టి ♦ తోనొత్తి సాంబ్రాణి
పొగఁజేర్చి జుట్టు నా ♦ రఁగ నొనర్చి
పలుమారు తలవెండ్రు ♦ కలచిక్కు విడఁదీసి
చక్కఁగానొసటఁ జే ♦ ర్చుక్క పెట్టి
సన్నంపుటంచులఁ ♦ జలతారు మొగ్గలఁ
మెరయు పట్టురుమాలు ♦ మెడకుఁ గట్టి

గీ॥ బాల నొడిలోన నిడికొని ; ♦ పైటకొంగు
మరుగుగాఁగప్పి ; చేపురాఁ ♦ దరుణిచన్ను
బాలిడుచుఁ బాపచెక్కిళ్ళ ♦ లీల ముద్దు
పెట్టుకొను ముద్దులను లెక్క ♦ పెట్టఁగలమె ?॥

సీ॥ గజ్జెలందియలు బం♦గరు నగల్ పలదె నా
చక్కనిముక్కా! యం ♦ చొక్కముద్దు
ఎన్నినోములనోచి ♦ నిన్నుఁగాంచితినె నా
చక్కనిముక్కా! యం ♦ చొక్కముద్దు
ఏమహారాజున ♦ కిల్లాలవగుదో నా
చక్కనిముక్కా! యం ♦ చొక్కముద్దు
అత్తవారింటికె ♦ ట్లంపెదనిన్ను నా
చక్కనిముక్కా! యం ♦ చొక్కముద్దు

గీ॥ మాట కొకముద్దుగాఁగ ♦ నమ్మగువ ముద్దు
కూఁతుముద్దాడు, నయ్యారె! ♦ నాతు లెపుడు
బాలికల ముద్దులాడెడు ♦ వేళఁ బలుకు
పలుకులింపయ్యె సందర్భ♦ములె హాళిక్కి॥ 151

సీ॥ తలపోసి తలపోసి ♦ తలఁ జిక్కఁగాదువ్వి ;
దువ్వి కాటుకఁ బెట్టఁ ♦ దోపకుండు
కాటుకం బెట్టెనా ♦ కస్తూరి తిలకింపఁ
నుదుట దిద్దఁగఁగొంత ♦ నెపఁ దలంచు
తిలకంబుఁ దిద్దెనా ♦ యలరారు నగలపుం
జములఁ బెట్టఁగ నెంతొ ♦ సంశయించు
నగలను బెట్టెనా ♦ జిగిమీరు మేల్ జరీ
యంగీలు దొడుగంగ ♦ నాత్మ నెంచు

గీ॥ కడకు నంగీలు దొడిగెనా ♦ కన్నులారఁ
దన్నుమార్తనుఁ గనఁదానె ♦ వెనుకదీయుఁ
బరమ కళ్యాణియైన యా♦ బాల యెడల
నాజనని దృష్టిదోష భ♦యంబుకతన। 152

చ॥ ఎఱిఁగిన యమ్మలక్క లెవరేనిఁ గుమార్తెను జూడవచ్చినన్
బిరబిర బాల నుయ్యేలను బెట్టి పరుండఁగఁ బెట్టుచుండు నె
వ్వరి కను లెట్టివోయనుచు భామిని శంకవహించి ; యెందు న
య్యారె! పశిబిడ్డలం బెనుచు నట్టి యుపాయము లిట్టివే కదా ?॥ 1

ఉ॥ అక్కరో ! ఎంతపుణ్యవతి యమ్మ ? రతీసతి నీకుఁబుట్టెనం
చొక్కనెలంత పల్కునెడ నూరక నెమ్మది నుబ్బకొంచు నాఁ
డెక్కడలేని రక్షలను నెన్నియొకట్టు కుమార్తెకౌర ! యో
నెక్కడనైనఁ దల్లి సహియించునె బిడ్డకు దృష్టిసోకినన్॥ 1

శా॥ పాలుంబువ్వయుఁ బంచదారయును మేల్ బంగారుపాత్రింబునన్
దోలింగల్పి కుమార్తె నెత్తుకొని "రా కో యూచి ! నీవింక నా
బాలారత్నము బొజ్జనింపఁ గుడుచున్ బాలన్నము" ద్దంచు నే
వేళన్ భామిని బిడ్డకన్నమిడు ; నుర్విం బిల్లలే లేకదా ?॥ 15

వ॥ మఱియు నక్కాంత యేకాంతంబునఁ గూరుచుండి కృష్ణాకుమారిం బలువ
రుల ముద్దులాడుచు నెన్నియో ముద్దులు పలుకుచు నశ్రాంత చిరునవ్వు
వ్వఁ దా నపరిమితానందమొందుచు నిట్లు పలుకరించుచుండు॥ 15

ఉ॥ ఆలములోనఁ దండ్రి కెదురై పతికిన్ రిపుమర్దనంబునన్
జాలసహాయ్యమైన జయచంద్రుని కూఁతురు లీల నీవ్రసం
బోలఁగఁ బెద్దదానివయి బుద్ధులు నేర్చి ప్రాణనాథుతో
పాలజితార్థి సత్కుముద బాంధవ ! శత్రుల గెల్వఁబోయదే ?॥ 15

శా॥ వేమార్జత్తురు ముట్టడింపఁగ ఫకీర్వేషంబునం దాల్చి సం
గ్రామంబందు నిజారులార్వ నల యక్బర్షాదుషాన్ జంప యీ
భూమింగీరితి నొందఁజూచిన గుణాంభోరాశి యైనట్టి యా
రామాభాయి తెలుంగు నీపతుల సైర్యంబొంది పేరొందదే ?॥ 15

మ॥ అమలాత్మన్ననుఁ బెండ్లియాడునట య య్యారంగజే బయెన్య! మా
నముఁ గాపాడవెయం చు దేపుఁ బుర తా జసింహాఖ్య పే

ర ముదమ్మారఁగ లేఖవ్రాసిన లస♦ద్రాజాస్యయైనట్టి యా
విమలాదేవి తెలుంగు సీసరునకుఁ ♦ బ్రేమంపు జాబంపెదే? ॥ 159

ఉ॥ నాటకవాణి! యెన్నఁడయి♦నం గతకాంతలవోలె నీవు ప్రా
ణేశునితోడఁ గీర్తి వహి♦యించి వెలింగెదవమ్మ? యిండియా
దేశచరిత్రమందు భవ♦దీయ విచిత్ర చరిత్రమంతయుఁ
దేశచరిత్రకారులు ను♦తించి లిఖింతు రటమ్మ బాలికా॥ 160

గీ॥ రాణి తనకూఁతు శ్రీరామ ♦ రక్షణమున
వేయియేండ్లు జీవింప దీ♦వించుచుండు
బిడ్డలు చిరాయువుంగల్గి ♦ వెలయ వలయుఁ
గాని తల్లుల కోర్కెకుం ♦ గలదె మేర? ॥ 161

గీ॥ కూఁతుఁ గనినప్పుడెల్ల ♦ నన్నాతి కోర!
యెన్నియో కోరికలు మది ♦ నీనుచుండు
ననెద మిటుసేతు మటుసేతు ♦ మనుచు మనము
బ్రహ్మ యెటుసేయఁ గలఁడో చె♦ప్పంగలేము॥ 162

వ॥ ఇట్లు జనయిత్రి నిండారఁ బ్రేమతోఁ బెంచుచుండ ధగద్ధగితాయమానాంగి
యై కృష్ణాకుమారి దినదిన ప్రవర్ధమానయై ముద్దారఁ బెరుగుచుండె॥ 163

సీ॥ శయ్యనొత్తిగిలంగఁ ♦ జాలని యాబాల
యొత్తిగిలుచుఁ జేతు ♦ లెత్తనేర్చె
చేతులెత్తి మోగానఁ ♦ జిన్నినవ్వులు గ్రోల
నూరక గుమ్మాడి ♦ యాడనేర్చె
గుమ్మాడి యాడుచుఁ ♦ గోమరొప్పఁ గూర్చుండి
నేలఁగగములాని ♦ నిలువనేర్చె
నిలిచి కొమ్మని భీతి ♦ గలుగ మెల్లన నటు
నిటుఁ దప్పటడుగుల ♦ నిడఁగనేర్చె

గీ॥ తప్పటడుగు లిడి పిం ♦ దప నడువ నేర్చె
నడువ నేర్చి పరుగు ♦ లిడఁగ నేర్చె
పరుగు లిడఁగ నేర్చి ♦ బాలికామణి తన
తోఁడివారిఁగూడి ♦ యాడ నేర్చె॥ 16

ఉ॥ బంగరు బావిలీల్జత శ ♦ బాసనఁ జెక్కిలులన్ వెలుంగఁ గా
ళ్ళంగల గజ్జెలందెలఁ జె ♦ లంగ రవంబులు వింతలీన వే
డ్కం గనకంపు చాయలను ♦ గ్రాలెడు మేలిమునుంగుఁ దాల్చి పో
వుం గురునొద్దక న్నృపతి ♦ పుత్రిక నిత్యము విద్య నేర్వఁగాన్॥ 16

ఉ॥ ఈడునతిక్రమించు చదు ♦ వీ పసిపాప కదెట్లు లబ్బెనో
చూడఁగఁ జిత్రమయ్యె నను ♦ చుం గల బంధులునెల్ల వారుఁ బ
ల్కాడఁగ నింతచెప్పఁగరు ♦ వంతగ్రహించుచునుండె నల్లమే
వాడపు రాచకన్నెను శ ♦ బాసనఁగాఁ గాదవిద్దెలన్ ?॥ 166

చ॥ నరపతిబిడ్డ గ్రంథగుంఫనలను మిక్కిలి యారితేరి వ్యా
కరణము నేర్చి లక్షణముఁ ♦ గన్గని మద్దులు మూటఁగట్ట నుం
దరమగు శైలిచొప్పడ సు ♦ ధారసధారలఁ బోలఁజాలు మేల్
నరసకవిత్వధారఁ గొని ♦ చక్కనిపద్యము లల్లునెప్పుడున్॥ 167

గీ॥ ఔర ! బంగారునకుఁ దావి ♦ యబ్బినట్లు
తనదు సాహిత్యపటిమకుం ♦ దగినరీతి
గఱచె సంగీత శాస్త్రమున్ ♦ గురువునొద్ద
సతులు నేర్వఁగఁజాలని ♦ శాస్త్రమెద్ది ?॥ 168

ఉ॥ వీణ కరంబునం గొని న ♦ వీనకృతుల్ మధురాధ్వనంబునన్
వీనుల విందుగొల్ప నర ♦ విందదళేక్షణ పాడెనేని పా
షాణములైన నీరయి వె ♦ సం బ్రవహించుచునుండు నార ! యా
గానమునంటిగ్రావ మిఁకఁ ♦ గానము గానము గానమెచ్చటన్॥ 169

క॥ రతియో భారతియో పా
ర్వతియో యీరాజపుత్త్రి ♦ వంశంబున నీ
సుతయై పుట్టెనటందురు
సతులెల్లరు భీమసింగు ♦ సతితో నెపుడున్॥ 170

సీ॥ ధీనిధులనాఁటి మేవాడ ♦ దేశరాజ
పుత్త్రిల శరీరముల్ కడుఁ ♦ బులకరింపఁ
జారు గుణరాశియైన కృ♦ష్ణాకుమారి
కల్లనల్లన యౌవనం ♦ బంకురించె॥ 171

గీ॥ మొగము తళతళల్, చెక్కు ♦ నిగనిగల్, క
నువున ధగధగల్; మేటి బా♦హువుల జిగజి
గల్ గమన వైఖరుల్ చాల ♦ ఘనత కెక్కి
యింపుసొంపును గల్గి రా♦జింపఁ దొడఁగె॥ 172

గీ॥ కనులభాగ్యదేవతయుఁ బ♦క్షస్స్థలమున
మోహినీదేవతయుఁ ఫాల♦మున నదృష్ట
దేవతయుఁ నడుమున క్షీణ ♦ దేవతయును
నల్లనంజేరి తాండవం ♦ బాడుచుండె॥ 173

క॥ బంగారము విను నీయిలు
బంగారముగాను; నెంత ♦ బంగారముగా
నం గనెదే నాజిగియని
యంగన దేహంబు పలుకు ♦ టాశ్చర్యంబే? ॥ 174

ఉ॥ చేడియఁగాంచి మన్మథశ♦శిక్షకులైరి నృపాంగణంబుఁ ద
ల్కాడుచునుండఁ గండ్లు విక♦చాబ్జములంగను, నెలంతొమాను గేఁ
శీపనియందు ; మధ్య మయ♦రే నెఱిస మాటలంబా సిగరిసి
బాడినపాటఁ బాడవలె♦నా మనకన్నియ యింపుగాన్పుగన్ ? ॥ 175

ఉ॥ కన్నియ చంపకాంగనను ♦ గాంచి పసందని మెచ్చి మెచ్చి రా
న్నెన్నొ తెలుంగులో పరిం ♦ యేచ్ఛ ననారతముం బ్రియత్నముః
మన్ననఁ గన్న రాజుల కు♦మారు లొనర్చుచు నుండి రైన నా
యన్నియు బూదిలో నొలికి ♦ నట్టి ఘృతంబు వితంబునం జనెన్॥

ఉ॥ నే నతి సుందరాంగుఁడను ♦ నేను మహాబలశాలి, నేను స
మ్మానిత వర్తనుండనని ♦ మానిని కెందరొ రాకుమారకుల్
కానుకలంపి వెంట దర♦ఖాస్తులు పంపిరి గాని యన్నియున్
బూనిక బుట్టదాఖలయి ♦ పోయెను వారి యదృష్ట మేమియో? ॥

గీ॥ వనవిహారం బొనర్పంగ ♦ వచ్చునపుడు
తమ తనూకాంతిఁ గని మెచ్చ♦దా యటంచు
రాజు లారామ సీమ నా♦రామ కోఱకు
వేచియుందురు కొంద ఱే ♦ వేళలందు॥

సీ॥ కృష్ణాకుమారి నా ♦ యిల్లాలగునొ కాదొ
యనిప్రశ్న శాస్త్రమ్ము ♦ నరయు నొకఁడు
అయ్యంచనడ పొందు ♦ నందుభాగ్యమున కై
యిలవేల్పులకు మ్రొక్కు ♦ లిడు నొకండు
తన తెల్వికిం బ్రమో♦దముఁ గాంచు నంచుఁ బ
ద్యములతో నుత్తరా ♦ లంపు నొకఁడు
రామనీయఁగ రాజె ♦ భీమసింగనృపాల
ధీమణీ! యనుచుఁ బ్రా♦ర్థించు నొకఁడు

గీ॥ అబలపోయగ మరసి మో♦హంపు టంబు
రాశిలో మున్గి వేరు మా♦ర్గంబుఁ గనక
పిచ్చిగొని యూరక పరిత♦పించు నొక్కఁ
డెవ్వని యదృష్ట మెట్టులో ♦ యెవ్వఁ డెఱుఁగు? ॥

గీ॥ ఔర కృష్ణా కుమారి నో♦రారఁ గోడ
లా! యనుచుఁ బిల్చునట్టి భా♦గ్యంబు మాకుఁ
గలుగఁ జేయని కాలమ్ము ♦ గడచినట్టి
తల్లిదండ్రులు నెల్లరుఁ ♦ దలఁచుచుండ్రి॥ 180

వ॥ ఇట్లు సాక్షాత్కరించిన మోహినీ దేవతయో యన నిండుజవ్వనంబున నెల్లగుం జేరాసఁ గల్గించుచుఁ గృష్ణాకుమారి వర్ధిల్లుచుండె. భీమసింగు భూమిపాలుండును యౌవనప్రాప్తయై కూఁతురు వివాహంబునకుఁ దగినప్రాయంబు నందుండె కదా యని యెంచి యొకనాఁడు కూఁతు వైవాహిక విషయము నిజాంగనతోడ నిట్లు ప్రసంగింపఁ గడఁగె॥ 181

చ॥ ఎఱుఁగుదు కాదె నీవు తరు♦ణీ! మనకృష్ణ వివాహయోగ్యయై
నరులుట? పెండ్లిసేయవలె ♦ నైళమ యిందుల కేమనందువో?
పోరిఁ బోరి నా మెకుం దగిన ♦ భూపకుమారునికై ప్రయత్నముం
గరమొనరించి నాఁడెఁజుమి ♦ కానఁగరాఁ డొకఁడైన నంగనా! ॥ 182

వ॥ విద్యావిశేషంబు గలిగినఁ గులీనుండు కాకుండె. కులీనుండగు నెడ విద్యావిశేషంబు లేకుండె. రెండునుం గలిగిన దురాచారుండో విషయలంపటుండో పిరికిపందయో యగుచుండె. హీనులకుఁ కన్యాదానంబు సేయుట మనరాజస్థాన ధర్మంబునకు వ్యతిరేక కర్మంబుగాదే? మరియు నింకొక్కటి వినుము॥ 183

చ॥ పినతన మాదిగాఁగఁ గడుఁ ♦ బేర్మినిఁ బెంచుచుఁ బెద్దఁజేసి యౌ
వనయుతలైన కన్నియలఁ ♦ బాప మనర్హులకిచ్చి పెండ్లిఁ జే
సిన నిఁక వారిబాముల వ♦చింపఁగ శక్యముగాదు మూర్ఖపుం
బెనుజులుగాని వారు తెలి♦ దండ్రులుగారు మరాళగామినీ॥ 184

క॥ వరునికి వధువును, వధువుకు
వరుఁడు, వధూవరులు తాము ♦ వరియింపకొనన్

సరసం, బటుగాకుండిన
విరసము, పరిధమాత్రరంబె ♦ భేదంబబలా॥

ఉ॥ కన్నెతనంతఁదాను కుతు♦కమ్మున నెంచుకొనన్ వలెన్ వరున్
గన్నియ తల్లిదండ్రులవి ♦ గాంచి వివాహ మొనర్పఁగా వలెన్
మన్ననఁగన్న మార్గమిది ♦ మానిని! యంతియకాని యెందునన్
గన్నె కయిష్టుఁడౌవరునిఁ ♦ గట్టుట కుత్తుకఁ గోయుటేకదా?॥

చ॥ ఘనతయుఁ బౌరుషంబు, నధి♦కారముఁ గీర్తి ధనంబు నిన్నిటన్
మనమొక యింతయెక్కుడయిన ♦ న్మతి తక్కువయైనఁ జూడ, నే
మనఁగ వివాహవేళల స్వ♦యంవర భాగ్యము కన్యకాళి కీ
మనరస పుత్రవంశమున ♦ మాత్రమె రాజిలుచుండె నంగనా॥

ఉ॥ హా! కనుఁగొంటివే? యిటు స్వ♦యంవరభాగ్యము లేకపోవుటే
గాక వయస్సురాని తమకన్నెల ♦ కక్కట! బాల్యమందె యీ
లోకమునందుఁ గొందఱు ఖ♦లుల్ బచరింతురి వివాహకార్యముల్
జేకురునే సుఖం బబల! ♦ చిన్నియొయారుల కిట్టులైనచో॥

వ॥ అనిపలుకంగ నాపలుకులా గజగామిని యాలకించి దేవా! మీరు
న సంగతులన్నియు నిక్కములు. ఈయనాచారంబు ముఖ్యము
బ్రాహ్మణ వైశ్యవంశముల జరుగుచున్నయది. దీనికిం గతం బొకనాఁడు
కునివలన నాలకించితి నయ్యది యెఱింగించెద నాకర్ణింపుఁడు॥

గీ॥ బలిమిఁ బదునొకండవ శతా♦బ్దమున నెంద
రెందఱో మ్లేచ్ఛులీ దేశ♦మందు నెందు
గానవచ్చిన సతికెల్ల ♦ మానభంగ
మాచరింపంగఁ దొడఁగి నా♦రఁట నృపాల!॥

ఉ॥ నారులు మానభంగమున ♦ నాశముఁజెందుటఁ గాంచి సంఘ సం
స్కారులు లేచి దేశమున ♦ జక్కని మార్పులఁజేసి కామినీ . .

వార మపాయమొందక శుభంబుగనుండెడు రీతి నెన్నిరో
తీరులఁ గ్రొత్తపద్ధతు లదేపనిగాఁ గని పెట్టి రాయెడన్॥ 191

వ॥ బాల్యవివాహాచరణ మంగీకరింపమిఁ బ్రజలకు బోధింప సంస్కారులు నూతనముగఁ గొన్ని సిద్ధాంతములఁ గల్పించి యయ్యవి పరాశరాది మహనీయ రచితమ్ములని నమ్మించి మ్లేచ్ఛుల బారినుండి తప్పింప నాడుబిడ్డల కతిబాల్యంబుననే వివాహంబులు గావించుచుండిరి. ఆయాచారంబు క్రమక్రమముగఁ బ్రబలి యెంతబోధించిన నీకాలమువారి కంఠములఁబట్టి వీడదయ్యె. కాలస్థితింబట్టి కల్పించిన యాపొల్లుమాటలే వేదవాక్యములై కన్నియల మెడల కురితాళ్ళయి దేశంబున కరిష్టంబుఁ గల్గించుచుండె. 192

చ॥ అనిపలుకంగ నాపలుకు లానరపాలకుఁ డాలకించి మా
నిని ! విను నాఁటి దుస్థితి గణించి సతీతతి నేల క్రొత్త నూ
ర్పును నొనరించినారనుచుఁ బూర్వపుఁబద్ధతినే నిరంతర
మ్మును వహియించుచుండు టెడ మోసముగల్గదె కన్యకాళికిన్॥ 193

చ॥ కలరుమహామహుల్, విబుధగణ్యులు, దేశచరిత్రకారులున్
బలువురు జూడ బ్రాహ్మణుల వైశ్యులఁ దక్కటివారియందునున్
గలిగియు నిట్లుపేక్షఁగొని కాలము దేశముఁ బాడుసేతురో
యలికులకుంతలా ! నిజము లాడిననిష్ఠురముల్ జనింపవే?॥ 194

క॥ పూర్వాచారపిశాచం
బుర్విని నెన్నాళ్ళుబ్రతికియుండునొ? అన్నా
ళ్ళోర్వఁగనగు నీబాములు
సర్వసతీసముదయం బసౌఖ్యయుతం బై॥ 195

గీ॥ అంతదూరము పోనేల యబల ! వినుము
మనకులంబుననేకాదు ఘనత గాంచె
నాంగ్లేయులఁగూడ స్వయంవరంబు
బాపనయ్యల వైశ్యుల పాపమేమొ॥ 196


గీ॥ మతములను బేరుపెట్టి కు♦మారికలను
బాడునూతులఁ ద్రోయుట ♦ పాడిగాదు
కాంతరో! యని నాఁడుభూ♦కాంతుఁడు తన
కాంతతోఁ గొంతయా ప్రసం♦గంబొనర్చె॥

వ॥ అంగనా! మనకృష్ణాకుమారి పరిణయంబుంగూర్చి నాకేమియుఁ దో
యదు. పలువురు రాజకుమారుల చిత్రపటంబులు నాయొద్దఁగలవు
వున నమ్మించుయూన డెందం బేసుందరునియందు లగ్నంబగునో కని
టు యావశ్యకంబుగదా యని పలుకె॥

క॥ దీనికి సందేహంబును
బూనఁగఁబనిలే దవశ్య♦ముగఁ గన్నియ యె
వ్వానిం గోరునొ కనుఁగొని
వానికొసంగుటయె రాచ♦పాడి యటంచున్॥

క॥ కులకాంతామణి యీగతిఁ
బలుకఁగ నానేల తేఁడు ♦ బంపెను తన ము
ద్దుల కూఁతునిఁ దక్షణమే
పిలువఁగవలెననుచు నొక్క ♦ చెలుఁదుకనంతన్॥

గీ॥ సుందరాకార! మానిత ♦ సుగుణవార!
పాపకర్మమార! కృతప♦రోపకార!
కవినరాధార! సజ్జన ♦ గణవిహార!
శ్రితజనోద్ధార! వేంకట ♦ కృష్ణశౌరి!



శ్రీ

కృష్ణాకుమారి.

తృతీయాశ్వాసము.

గీ॥ కవియయినవానిఁ గనులారఁ ♦ గానలేక
కవులపైఁ గొండెముల్ జెప్పఁ ♦ గడఁగు నెడల
కాకవి దురుక్తు లెల్ల ని♦రాకరించు
నఖిలసద్గుణస్థాన! కృ♦ష్ణాభిధాన॥ 202

వ॥ అవధరింపు మట్లు ఫీగసించిన పరిచారిక కన్యకాంతఃపురంబున కేగి॥ 203

సీ॥ మనదేశ చరితంబు ♦ మధురస్వరంబుతో
సఖులమధ్యంబునఁ ♦ జదువుగాని
చదివిపద్యంబులఁ ♦ జక్కఁగా విడఁదీసి
చెలులకునర్థంబుఁ ♦ జెప్పుదాని
చెప్పిగతించిన ♦ స్త్రీరత్నములచర్య
లద్దిరాయని కొని♦యాడుదాని
కొనియాడి మనమును ♦ మనవారిగతిఁ గీర్తిఁ
గాంచుటొప్పంచు బో♦ధించుదాని॥

గీ॥ వివిధశాస్త్రంబుల నెఱింగి ♦ వెలయుదానిఁ
గ్వామినీవార్తమునఁ జేరుఁ ♦ గన్నదాని
భువనమోహినిం గృష్ణ న♦య్యువిదఁ గాంచి
యనిరె మీతండ్రి రమ్మనె ♦ నమ్మయనుచు॥ 204

చ॥ జనకుఁడు పిల్చెనంచుఁ బరి♦చారిక చెప్పిన తత్క్షణంబ, చే
తనుగల పుస్తకంబుఁ దన ♦ దగ్గఱనున్న నెలంతకిచ్చి యం
గన! పఠియించుచుండుమిదె ♦ కన్గొని వచ్చెద నేలపిల్చెనో
యని మదచంచరీక నిక♦రాలక యప్పుడ లేచె దిగ్గనన్॥

క॥ వనజానన కాలందెలఁ
దనచెక్కులఁ గంకణములఁ ♦ దనరారు ఘణం
ఘణలు నిగన్నిగలు ఝణం
ఝణలు విరాజిలఁగఁ జనియె ♦ జనకునికడకున్॥

వ॥ అట్లుచని యమ్మరాళగమన మాతాపితలకు నమస్కారంబులఁజేసి కట్టె
నిలువంబడి యుండ వారిరువురును॥

గీ॥ చేరఁగాఁదీసి యిలఁ జిరం♦జీవిగమ్మ
టంచు వాగలు కూఁతు దీ♦వించిరౌర!
ప్రేమఁదలిదండ్రు లట్లు దీ♦వింత్రుగాని
విధిలిఖించినదానిఁ ద♦ప్పింపఁగలరె॥

గీ॥ రాజుల విచిత్రపటము లా ♦ రాజరాజు
రాజవదనకుఁజూపి మ♦రాళగమన!
చిన్నికృష్ణమ్మ! మాకింకఁ ♦ జెప్పుమమ్మ!
యీనృపాలుర నెవ్వాని ♦ నెంచుకొనెదో?॥

వ॥ ఈరాకుమారుండు పరాక్రమోపేతుండు జయపురాధిపుని కుమారుం డితఁడు సకలశాస్త్ర విశారదుండు బుందేలుఖండనాయకుండు. ఈసు కాకారుఁ డాల్వార్ ధారుణీశ్వరకుమారుండు. ఈవీరుఁడు భ[illegible] పుని సుతుండంచు వేర్వేర వర్ణించుచు భీమసింగు తనకుమారిక చెంగట పటంబు లిడుచుండె.

2

క॥ ఎవ్వానిపటముఁజూపిన
నవ్వనిత పరింపదాయె ♦ నదియేమొకొ? హా

యెవ్వానికి నెవ్వతెకిల
నవ్విధి జతకూర్చినాడొ ♦ యదియెవఁ డెఱుఁగున్॥ 211

గీ॥ నరపతులనుతుల మన కృష్ణా కుమారి
యీసడించుచు నవ్వులఁ ♦ ద్రోసి తోసి
కడకుఁ దనయంతనొక్క చక్కనిపటంబు
నెంచికొని లోననేదియో ♦ యెంచియెంచి॥ 212

ఉ॥ మానితరత్నసంచయ సమన్వితహేమకిరీటధారియై
భానునిభప్రభాకలిత ♦ భాసురదివ్యశరీరధారియై
మానసతీవితానన ♦ మన్మథుఁడై వెలుఁగొందుచున్న యీ
మానవనాథుఁ డెవ్వఁడొకొ? ♦ మానసనాథ! యెఱుంగఁజేయవే?॥ 213

మ॥ అనినం దండ్రి కుమార్తెఁ గాంచి పలికెన్ ♦ యమ్మా! చిన్నికృష్ణమ్మ! యి
మ్మనుజాధీశుఁ డఖండ శౌర్యసహితుం ♦ డమ్మాళ్వదేశాధిపుం
డనిలో రెండవనీలలోహితుఁడు, పా♦ర్థియం బిగ్వాడై దేండ్లు నా
మనకుం బ్రస్తుతి చుట్టమాత్మసఖుఁడౌ ♦ మాయన్నకున్ నాకొగిన్॥ 214

వ॥ భీమసింహాఖ్యం జెలంగు నీరాకుమారుం డప్పుడప్పుడు నాకడ కేతెర నీ వెన్ని
రౌగావారులరయుఁదు. తనయా మఱచితే? యీసుందరాంగుండు సకుందగు
సగుణుఁడు. గుణవిద్యాలంకృతుండు. నందనీ! నీవీరాజనందనుని మెచ్చెదే!
యిమ్మహాశయుని నీకుం బెండ్లిసేతునే యని మందహాసంబున భీమసింగు
పలుక కృష్ణాకుమారి యల్లన మొగంబు వాల్చుకొని తండ్రిచేతంగల చిత్ర
పటంబుఁ దా గరంబునఁ గైకొని, 215

సీ॥ అలవెన్న నన్ను మిన్నున్న వెన్నెల వన్నె
లన్నారి చిఱునవ్వుల్ ♦ విన్నఁ జిచ్చ
తుమ్మెదల్ దొమ్ము లొక్కమ్మడిఁ గ్రమ్మినా
నుంగరాల్ ముంగురుల్ ♦ రంగులీన

పొంగారు జిగిగారు ♦ బంగారు జలతారు
గాఁగ రాగరగరల్ ♦ బాగుమీఱ
నవ్యకాంచన భూష♦ణప్రభాపటలంబు
మిందముచన్ మించు మై ♦ మించి వెలుఁగ

గీ॥ చెవుల రతనాల బావిలీల్ ♦ జవుకళింప
నటునిటున్ మేటి కీలడ ♦ నటనమాడఁ
దటుకునం బటముఁ గొని [illegible] ♦ చొప్పొంగును బాసి
యఁతిపురికేగె జవమున ♦ యింతిగమున॥ 216

వ. భీమసింహుడు దన కుమారిక మార్వాడ నాయకుండైన భీమసింహుని వరించి
తెలిసి తగిన సంబంధమని యానందించికొనుచుండె 217

గీ॥ తనకుమారిత మార్వాడ ♦ ధరణి విభుని
[illegible] నిశ్చితుఁడయ్యె న ♦ రేశ్వరుఁడు
[illegible]ర్యమూనుటమనపని ♦ గాని ముందు
జరుగఁబోయెడుసంగతు ♦ లెఱుఁగఁగలమె?॥ 218

క॥ రమణి నిచ్చెదనందు మా♦ర్వాడవిభుని
కేర శాఖలేఖవ్రాసె నా ♦ భీమసింహు;
డెన్నివ్రాఁతలువ్రాసిన ♦ నేమిఫలము ?
బ్రహ్మవ్రాసినవ్రాఁత యా♦కర్ణమయ్యెన॥ 219

ఉ॥ సంతతమాత్మబాంధ జన♦సంతతి యెంతయు [illegible] న
త్యంతము గన్యకానిబహు ♦ మంతయు లోఁ బరితాపమొందఁగా
గాంతలు మారదేశగత ♦ కాంతుల రమ్మని [illegible]ఁగా
నంత [illegible]♦ముమ్మువిరాజిలె దేశమంతటన్॥ 220

సీ॥ మారిషుండైయల్ల ♦ మరుఁడోప్పు ; మోహంబు
ముందుగాఁజిటిమయి ♦ జిందులాడ

[illegible] నహర్నిశల్ ♦ తెలుపుగా ; [illegible]
తెరలెత్తిదించు సా ♦ ంబరులు గాఁగ
కలకం[illegible]ము మం ♦ జులమైన స్తుతి గాఁగ
[illegible] పక్షములు వ్యా[illegible] ♦ [illegible]ములు గా[illegible]
[illegible] ♦ [illegible]లు రం[illegible]ములు గాఁగ
[illegible] నవ[illegible] ♦ [illegible]రులు [illegible]

గీ॥ సర్వజగ మొక్క నాటక ♦ శాల గాఁగ
సురలు చూపరుల్ గాఁగఁ దా ♦ సూత్రధారుఁ
డై ప్రదర్శించెను [illegible]ంచుఁ ♦ [illegible]
నాఁటిదినముల [illegible]ంగా ♦ నాటకముల॥ 221

సీ॥ భావసం[illegible]సత్ప్రి ♦ భా[illegible] భావింపఁ
[illegible] ♦ [illegible] గా[illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] గాఁగ
ప్రియ[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] తనవెంట
రంజిల్లు [illegible] ♦ [illegible] గా[illegible]

గీ॥ [illegible] ♦ [illegible]
[illegible]లఁ [illegible] ♦ పరచి [illegible]లఁ
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]॥ 222

ఉ॥ [illegible] ! [illegible] ♦ [illegible] వీక్షించి [illegible]
[illegible] ♦ [illegible] నిరం

తరసంతప్త తనూలసల్లతికయై ♦ తాఁ గాలముంబుచ్చు ; నె
వ్వరు నిల్వంగలరా లతాంతశరుఁడే ♦ బాణంబుఁ జేఁబూనినన్॥ 223

చ॥ మనుపతి యాటలెల్ల నొక ♦ మూలకుఁద్రోసి, సతీగణమ్ముతో
ననయమొనర్చు నానావి♦హారము ద్రోసి, మరాళ సంఘమున్
పెనచుటఁబాసి తావిరుల ♦ పేరులఁదీసి, మెలంగుచుండె న
వ్వనిత భరింపరానివగు ♦ భావజవేదనఁ జేసి గాసితోన్॥ 224

మ॥ ఒకనాఁడంగన గాలిమేడ పయిఁదా ♦ నొక్కర్తె కూర్చుండి య
మ్మకరాంకుం దలపోసి, యోసుమశ♦రా! మర్యాద గానుంపవై
అకటా! దీనలబాధపెట్టెద వదే♦లా? నీకు మాకన్యకా
నికరంబా యనుజన్మ్య? స్త్రీలవధ్యలెనా ♦ నీశక్తి నీసాములున్? ॥225

గీ॥ కంటికిఁ బంటవు నిన్ను మ♦క్కంటి మున్ను
మంటఁపాల్సేయుటెంతలో ♦ మఱచినావొ
మిట్టిపడెదవు మమ్మును ♦ మిన్నుఁ గనక
ప్రీతికీతివిరోధి సతిప్రత్య♦క్షఫలము వలన॥ 226

గీ॥ మరుఁ డనంగుఁ డటంచుఁ గొం♦దఱు వచింత్రు
గాని మోహమ్మునా! నీవు ♦ కన్యకలకు
మాత్రమగపడెద వదేమి ♦ చిత్రమెంకొ
నగితిఁ బ్రత్యక్ష బ్రహ్మరా♦క్షసుని కరణి॥ 227

వ॥ అని యనేకవిధంబుల నాకాంత యేకాంతంబునం గూర్చుండి మారశర పీడితయై యుండ నంతలో॥

సీ॥ అవనిలోన ననాథ ♦ లైన యనాథల 228
పాలిటఁ బెనుకాల♦పాశమనఁగ
పూర్వాపరాద్రులన్ ♦ పోల్పఁగాఁ గొని నురల్
గో లనియాడు ప్రా♦ట్వ్యాలనంగ

నిశిచోరసాని వె♦న్నెలగౌనుఁ దాల్చి పైఁ
బెట్టిన మేటి టో♦పియనంగ
తలదువ్వ కొనువేళ ♦ నలయించి రాణి చే
పం దాల్చునట్టి యు♦ద్దంబనంగ
కాలమను నుపాధ్యాయుండు ♦ [illegible]!
అవనిగుండ్రముగానుండు ♦ ననుచు నింగి
యనెడు నొక బల్లపై వ్రాసి ♦ యగుపఱచిన
యఖిలభూగోళమనఁ జందురుఁ ♦ డవతరించె॥ 229

॥ జేజేలెల్లరు స్త్రీ[illegible] బరీ♦క్షింపంగ నాబాలికా
రాజిం జాలఁగ మార్కులంబడసె నా♦రా! తూర్పుదిగ్బాల యం
చాజేజేల్ బహుమాన పూర్వకముగా ♦ నా బాలకంఠంబునం
దోజంగట్టిన వజ్రపుంబతకమ ♦ ట్లొప్పారెఁ జందురింపవహో॥ 230

అంతవరకును మన్మృగోపాలసంచారనిరించుచున్న కృష్ణాకుమారి చంద్రావలోకమ్ముఁజేసి 231

॥ ఔరా! చంద్రి! జనించినాడవుకాదా ♦ యాక్షీరవారాశిలో?
శ్రీరామామణి తోడఁబుట్టువుగదా? ♦ శ్రీరుక్మిణీనాథుఁ డా
పారావారుఁడు నీకుబావగదరా? ♦ సద్వంశజాతుండవై
యేరా యీగతిఁ [illegible] వి♦స్సీ! యెంతమూర్ఖుండవో?॥ 232

॥ తరణి యపరాబ్ధిఁ గ్రుంకుచే ♦ తడవుగాఁగఁ
గొంపమునిఁగినరీతి నో ♦ కువలయాప్త!...
నెత్తిపై కెక్క[illegible] ప్రసిద్ధ ♦ నీకులేదు
[illegible] చివాళ్లైనీకు దీ♦వనలుగదరా?॥ 233

తే॥ రాజునటంచు గర్వపడ ♦ రాదురా! లేశముఁ దారకేశ! నీ
రాజరికంబు దీనజన♦రాజికి, మానసమోహనాంగనా

రాజికి వెండియున్ బధికరాజి, కనాథగజేంద్రగామినీ
రాజికిఁ బ్రాణసంకటము రా వినరా! జలరాశిసంభవా॥ 234

గీ॥ నెలకుఁ బదునైదు దినములు తొలఁగియుండ
నే మహామహుఁడో శాప మిచ్చెనీకు
క[illegible]ని [illegible]
గలుగుపుణ్యాత్ముఁడెవ్వాఁడు గానరాఁడు॥ 235

గీ॥ సగమె యాయువుఁ గల్గియు మిగులవిట్టి
వీగుచున్నావు పూర్ణాయువే కలిగిన
యెడల నింకెంతగాగర్వ పడెదవో [illegible]?
[illegible]లన్ బ్రతుకనిత్తువొ రా? మృగాంక!॥ 236

గీ॥ తలఁప నీనుండియేకాదు తొలఁగి[illegible]
మానినులకింతసుఖమన్న మాటసున్న
యేమిపాపంబుఁ జేసిరో యేరికైనఁ
గాంతలని[illegible] గడచ? చంద్ర!॥ 237

సీ॥ కానవచ్చినకాంత మానమ్ముఁ జెఱుచు[illegible]
న్నన్న! క్లేశమ్ము[illegible] కొన్నినాళ్ళు
[illegible]గాత్రి లయ్యె నా[illegible]
ఘోరసంకటము[illegible] కొన్నినాళ్ళు
[illegible] మానాంగముననై
కోరి యగ్గింపక కొన్నినాళ్ళు
సహించు[illegible]గారాని [illegible]
కూ[illegible]చుంటినె కొన్నినాళ్ళు॥

గీ॥ [illegible]కెట్టిమ్ము [illegible] [illegible]కైనఁ
గ్రమముగా నాయుషములిచ్చు గానరావు

కాని నీబాధమాత్రము ♦ మానినులకుఁ
దప్ప దప్పుడు నిప్పాకెం ♦ కెప్పుడైన॥ 238

గీ॥ అద్దిరా! సురలుబెట్టెడు ♦ ముద్దతినుచు
బలిసి పడతుల కిలఁ బలు ♦ బాములిడుముఁ
బోరిఁబోరిని వారిధ్యమనురెల్లఁ ♦ బోసికొనుచు
జీవనముసేయరా చిరం♦జీవివగుచు॥ 239

గీ॥ అని యనేకవిధం ... ♦ నానెలంత
స్వీయతాపోన్నతిజ్ఞ వెలి ♦ నేసిచేసి
లనమనోహారు దివ్యసం♦...నంబుఁ
...య గడియ యేఁ... ♦ ...॥ 240

ఉ॥ మాయమురె! భీమసింహుని కు♦మారకు ... తం
...! యిప్పుడుం చుఁగాని, ... ♦ ... తా
నేయెడ నేరితోడ ... ♦ ...; ... వలెజ్ఞ
దోయజపత్రలోచనలు ♦ తోం... పాటు వహింపువారలే?॥ 241

గీ॥ చెలియ! మార్వాడ రాణినై ♦ వెలఁగుగాని
చెలులు పరిహాసమాడినఁ ♦ జిత్తమందుఁ
గొంత యింతింతయనరాని ♦ సంతసంబుఁ
గాంచియును నేమి యెఱుఁగని ♦ కరణి నిలుతు॥ 242

గీ॥ అనయమును మది భీమసిం♦హునిఁ దలంచు
వనితలేమన్న భీమసిం♦హునె తలంచు
తననరుండని భీమసిం♦హునె తలంచు
భీమసింహాత్మ...యెన్యె ♦ రామమనము॥ 243

శా॥ ...నాఁడాగతిఁ బండువెన్నెలలయం ♦ దామేడపైఁ దిన్నెపై
నానారీమణి కూరుచుండి తనలో ♦ నాఁ...నా

లోనన్ మానినియోర్తువచ్చె నటకున్ ♦ లోలోన దుఃఖంబుతో
దీనంబైన మొగమ్ముతో వణకుతోఁ ♦ దీపింపుఁగన్నీటితోన్॥ 244

వ॥ అట్లుచనుదెంచి యమ్మత్తకాశినిం జూచి॥ 245

మ॥ తరుణీ! యేమని తెల్పుదాన నల వి♦ద్యాలంకృతుం దుర్గిలో
నరినాశంకరశంకరోపముఁడు న♦మ్మా! భీమసింహుండు నీ
వరుఁడున్ నీగతజన్మపుణ్యతతి మా♦ర్వాడ ప్రభుండక్కటా!
పరలోకంబునకేగె నోయబల! నీ ♦ ప్రారబ్ధకర్మంబునన్॥ 246

సీ॥ చిన్నివెన్నెలకందు ♦ వన్నెల్ పగంగుందు
నబ్ధిం బోలుపొందు ♦ నవ్వువాఁడు
వరశారికల్ విరుల్ ♦ వాజులై వాజులై
యలరువాని తెఱంగు ♦ వెలుఁగువాఁడు
పగటివేళలయందుఁ ♦ బద్మాంగనలపొందుఁ
గలవాని లేశం . ఁ ♦ గలుగువాఁడు
ఆరుచక్కనిమోము ♦ లారారుఁగన్నులుఁ
గలవానిగోషంబుఁ ♦ గలుగువాఁడు॥

గీ॥ పరుల కష్టలకుప్పరై ♦ పఱుఁగువాఁడు
పరుల కొప్పల కుప్పరై ♦ పఱుగువాఁడు
నీవరించిన వగకాడు ♦ నేల లేఁడు
కలికి! యీలోకమందిఁకఁ ♦ గానరాడు॥ 247

వ॥ అని చెప్పి యనేకవిధంబుల నవివేకురాలగు నాచెలిమికత్తె॥ 348

గీ॥ చెలఁగి మనకృష్ణకన్నను ♦ దోలుతేఁదానె
ఘోరనన్ రోదనముసేయఁ ♦ బూనెనపుడు
విద్యలేనట్టివారలు ♦ వింతపశువు
లనెడు వాక్యంబు సార్థకం ♦ బయ్యెనౌర!॥ 249

గీ॥ చెలిమికత్తెవచించిన ♦ పలుకులను విని
పిడుగుపైఁబడు నడువు పెం♦పొనఁగనయ్యెఁ
గృష్ణధైర్యంబు విడఁబయ్యె ♦ విద్యవలన
నింతకన్నను లాభమిం♦కేమిగలదు?॥ 250

గీ॥ అయిన సహజకోమలచిత్త ♦ లబలలగుటఁ
దా వరించిన మార్వాడ ♦ నగణి విభుఁడు
మరణమొందిన దుర్వార్త ♦ మంచెయాన
విని విడిచె దుఃఖ♦ప్రాణములు విరివిలేక॥ 251

వ॥ అట్లు విచారాయత్త చిత్తయై కృష్ణాకుమారి నేలంబడి పొరలుచున్న తనచె
లిమి కత్తెంగాంచి సాదరంబుగ నిట్లనియె॥ 252

మ॥ వనితా! దేహికి దేహమస్థిరమ యొ♦వ్వండుం జిరంజీవియై
మనువాఁడీ జగమందులేడు; వినుమీ ♦ మర్మంబు ... లో
టను భావింపక చన్నవారికయి కం♦టం బెత్తి రోదింతురో తా
మును నెన్నండొ గతింతురం చెఱుఁగరం ♦ బోఁజాలరో యంగనా॥

గీ॥ బ్రతికినన్నాళ్ళు సంసార ♦ వారినిధిని
మునిఁగి తేలుచుఁ గడకు నే ♦ క్షణమునందొ
ప్రాణముల్ బోవు నింత♦మాత్రమున కింత
వగవఁగా నేల? జీవమె♦వ్వారి సొమ్ము? ॥ 254

చ॥ అలఘు మనోవికారమును ♦ నాపఁగఁజాలక భీమసింహునిన్
వలచితిఁగాని యవ్విభుని ♦ వల్లభఁగాఁగల నోము నోచఁగా
వలదె? వియోగదుఃఖమునఁ ♦ బల్గతులిప్పుర మెంతయేడ్చినన్
గలికి! గతించినట్టి నర♦కాంతుఁడు క్రమ్మర లేచివచ్చునే? ॥ 255

వ॥ అని యిట్టులుంచి రోయలికు♦లాలకజాల! యొకండు దెల్పినా
సదయుఁడు మన్మనోహరుఁడు ♦ స్వర్గపరుండయె నన్నమాట వే

గఁ గెలుపుమా యటంచు మన ♦ కన్నియ యెంతని వేడుకొన్న నా
మదపతి నేలఁబొర్లుటయొ ♦ మ్లానదుఁ డౌటయొ యాసయ్యెనే ?॥ 256

గీ॥ తెలివిఁగలవారు గలరు మూ♦ర్ఖులు గలారు
ధైర్యయుతలును భీతచి♦త్తలును గలరు
నేల నేలుదు రరులను ♦ దోలఁగలరు
నవరసమ్ములుఁ జెందొందు ♦ నారులందు॥ 257

ఉ॥ ఎంతని వేడినన్ బొరలి ♦ యేడ్చుటదక్క రవంతదైన వృ
త్తాంతముఁ జెప్పకుట్టి చెలి ♦ సుందరి సుందరి ! నాకు లేని యీ
చింతలు నీకవేటికె ? స♦చింపుము మార్గముఁ బట్టుమాను మిం
కింపటిలో సవంగ మతి♦హీన తెలంగున లేచి మెల్లఁగాన్॥ 258

[illegible] అవలుదు నేలఁబొర్ల మెయి♦నంటిన ధూళినిఁ బైటకొంగుతోఁ
[illegible], [illegible] ♦ [illegible]
ముడిచి స్రవించుదుఃఖ కణ♦ముల్ పసచేతుల నొత్తి నేల నా
యొడఁబడినట్టి లేఖ గ్రహి♦యించి పఠించెను కృష్ణకుమారి॥ 259

గీ॥ తరుణి ! నీతోడ నిపుడు మీ ♦ తండ్రిగారు
[illegible]
బలికి [illegible] నిమ్మని ♦ పంపినారు
దీనిఁ జదివిన సంగతుల్ ♦ తెలియఁగలవు॥ 260

వ॥ అని జాబునొసంగఁ గృష్ణాకుమారి దానినందుకొని విప్పి॥

దండకము.

శ్రీమన్ మహారాజ రాజార్చిత శ్రీపదాబ్జాతులై, యాశ్రితానేక దీనా
వనా సక్తులై, రాజధర్మప్రవృత్తి తోత్సాహసంయుక్తులై, యల్ల మేవాడదేశం బశే
షంబుఁ బాలించు శ్రీభీమసింగాఖ్యనీనాథు పేరన్ మదంగార మార్వాడ భూ .
పాలుఁడౌ మానసింహుండు తావ్రాయు జాబేమనంగా,

ఉ॥ నాతిరో! మానసింహనర ♦ నాథుఁడు కన్నులు నెత్తికెక్కఁ గూఁతునొసంగనో రణముఁ ♦ గోరెదవో యని వ్రాసినాడు తా నే తగువీరుఁడొక్కఁడని ♦ యెంచెనొ మామగవారు గాజులన్ జేతులఁ దాల్చినారనుచుఁ ♦ జిత్తమునం దలపోసెనో సఖీ !॥ 263

చ॥ జనకుని యాజ్ఞయైన నియ♦మంబున నేనె సమస్తసేనలన్ గొని చని మేడబన్ నగరి ♦ కోటలనెల్లఁ దుపాకిదెబ్బలన్ క్షణమున మంటిపాల్వఱిచి ♦ గర్వము సర్వము రూపుమాపి యా వెనుకను మృత్యుకన్యనిడి ♦ పెండిలి నేనొనరించి వచ్చెదన్॥ 264

ఉ॥ మానిని! మానసింహునకె ♦ మాజనకుండిడి పెండ్లిసేయఁగాఁ బూనిన నస్థిరంబయిన ♦ మోహముపైఁ దమియున్నదాననేఁ గానటు గానఁ జానరో! జ♦గాన యశం బనిశం ... ... నా ప్రాణములం త్యజించి మెయిఁ♦బాసెద మాకులగౌరవమింతయే॥ 265

గీ॥ పడతి! యీమాటనాడుటే ♦ తడవుగాఁగ నకట! నాకుడికన్నిప్పు ♦ డదరఁదొడఁగెఁ బుడమి బలిమినిఁ బ్రాణముల్ ♦ విడిచెదనని మూడుపట్టుల విధివ్రాసి ♦ నాడునిజము॥ 266

వ॥ అని యనేకవిధంబుల సంసార మోహ దేహాదులయందు విరక్తిఁబూని కతి నోక్తులఁ ... ... యున్నయమ్ముందరయాన నవలోకించి చెలిమికత్తియ యి ట్లనియె॥ 267

మ॥ అనుమానింపకు మమ్మ! నీజనకుఁ డో ♦ యబ్జాక్షి! నిన్ మానసిం హునకుం బెండిలిసేయునే? యతఁడు శౌ♦ర్యోపేతుఁడే కాని యెం దును భీతాత్ముఁడు గాఁడు రోషమునఁ దా♦నున్ ఘోరసంగ్రామకే ళి నొనర్పంగఁ బ్రయత్నముల్ దగినటు♦ల్సేయుండె బింబాధరీ॥ 268

వ॥ మఱియు మానసింహుం డంపిన యీలేఖ నవలోకించి మీతండ్రిగారొందిన యాగ్రహంబు వర్ణింపనలవికాదు. కుమారిక నొసంగననియుఁ గృష్ణాకుమా

రిపై నింతేని యాశవహింపరాదనియు, పలయు నేని యుద్ధప్రయత్న మొన
రింపవచ్చుననియు నింతమాత్రమున మేము వెఱచువారము గామనియు జ
వాబువ్రాసి మీజనకుఁడు మానసింహుని కంపె. ఇంతియకాక॥ 269

గీ॥ ఊవిప! మార్వాడ భీమసిం ♦ హుఁడు గతించె
నని విచారింపఁ బనిలేదు ♦ వినుమ యతఁడు
జయపురీశుఁడౌ జయసింహ ♦ నచివ...
నిర్ణ్యసంగఁగ ... ♦ నిశ్చయించె॥ 270

గీ॥ పౌరుషంబున నేమి రూ ♦ పమున నేమి
యశమునందేమి జయసింహుఁ ♦ డబల! భీమ
సింహుని సమానుఁడెటు నేరె ♦ చెప్ప నేల?
యతనికొక ... మీకొండి ♦ యంపెనమ్మ॥ 271

ఉ॥ నాపిని రాచకన్నియ మ ♦ నమ్మున నమ్మలికమ్ము నొంది యా
హా! విధి కెంతయీర్ష్య గల ♦ దంగన! తొల్తను ...
త్రీవిభు నెంచి మేలని స ♦ రించి యతండు గతించెనంచు నే
నేవిధి నన్యభూవరున ♦ కిచ్చెద నాహృదయమ్ము నక్కటా॥ 272

గీ॥ వనిత! నాకమ్మ నక్షత్రి ♦ ఫలమదేమొ?
వరియింపఁ దలఁచి విరక్తి ♦ వరిబలెనమ్మ
బాలఁగ నసూయ్యామయ్యె సం ♦ సారి మకట
వలదు వలదు వివాహంబు ♦ వలదు నాకు॥ 273

గీ॥ ...నుండిరెయో కదా ♦ యవనిలోనఁ
... ♦ ...ందుచుండు
... ♦ చచ్చుటయును
... గుచేలుఁడు సంపదల్ ♦ గనుట వినమె।

వ॥ అయిన నోసుందరీ! కొంపల్ పురాణగాథలు ప్రాప్యకవిక్రృత చమత్కార
కృత్యంబులని పేర్కొనఁబడవచ్చుఁగాన నింకొక్క విషయంబుఁ జెప్పెదను॥

గీ॥ అల్ల ఢిల్లీ కనూజి రా♦జ్యాధిపతులు
ప్రబల వైరంబుఁ బూని సం♦గ్రామసీమ
కరిగి యొండొరుల్ గూలుట ♦ లరయ నొక్క
పృథ్వీరాట్ట సంయుక్త ♦ కతనఁ గాదె॥ 275

గీ॥ నాఁడు సంయుక్త కతన నీ♦నాఁడు నేను
రమణి! మేవాడ మార్వాడ ♦ రాజ్యములకుఁ
బగలు గల్పించి యక్కటా ♦ పాడుసేయఁ
గాఁటైనానేమొ యనిశంక ♦ పుట్టె నమ్మ॥ 276

వ॥ అని కృష్ణాకుమారి కొంతవరకుఁ దన చెలిమికత్తెతోఁ బ్రసంగించి వ్యాకుల చిత్తంబుతోడఁ దనమందిరంబునకుం జనియె. భీమసింగును భీమసింహుని మరణంబునకుఁ జింతిల్లుచు మానసింహుం డంపిన జాబున కమితాగ్రహ మొంది మున్ముందు సమరప్రయత్నము లొనర్పఁ జొచ్చె. ఇట్లుండ నట మార్వాడదేశంబున॥ 277

మ॥ అమలస్వాంతనుఁ గృష్ణ నీయననుచున్ ♦ హంకారి మేవార వి
క్రమశీలుం డుదేపురాధిపుఁడు రా ♦ రాణా జనా[illegible] మీ
సములం దువ్వుచు మానసింహుఁ డతి రో♦షస్వాంతుఁడై సేనలన్
గొమరొప్పం జతఁగూర్పఁ జొచ్చెను పృథా ♦ క్షోపుల్ గదా భూవరుల్॥

మ॥ అమలస్వాంతనుఁ గృష్ణ నిచ్చెద నరేం♦ద్రా! నీకు నేనంచు వి
క్రమశీలుండును దేపురా[illegible] ♦ రాణా యెఱింగింపఁ జి
త్తమునం దా జయసింహ భూవరుఁడు మో♦దంబొందుచున్ పెండ్లియ
త్నములన్ సేయఁదొడంగెఁ దా నెఱుఁగఁడే♦న్నన్ భావిప్రచిత్రముల్॥

గీ॥ చెలిమి చెలిమినిఁ జెలిఁ ♦ గొనవలయు ననుచు
నల్లజయసింహ మానసిం♦హ నరవరులు
పరిణయరణప్రయత్నముల్ ♦ జరుపుచుండ్రి
భళిరె! సంతోష రోషసం♦కలితులగుచు॥ 280

వ|| ఆదియట్లుండ జయపురాధిపుండైన జయసింహునకు భీమసింగు తనకుమారిక నొసంగి వివాహము సేయ నున్నాడని యెఱింగి జయసింహునకుఁ బ్రబల శత్రుండగు గ్వాలియరురాజు సింధియనువాఁడు సహింపనేరక తద్వివాహంబు భంగంబొనర్పనెంచి భీమసింగునకిట్లొక జాబువ్రాసి యంపె|| 281

సీ|| అవధారు భీమసిం ♦ గావనీ నాయక!
కృష్ణాకుమారినిఁ ♦ గోరి యామె
జయపురాధీశుఁడైన ♦ జయసింహునకుఁ బెండ్లి
సలుపు టుత్తమమని ♦ తలఁచితివట
తగఁడు నీతనయకా ♦ తఁడు నాకు శత్రువు
గాన నీయత్నంబు ♦ మానవలయు
నాకవేళ నస్మదా ♦ జ్ఞోల్లంఘనముఁ జేసి
కృష్ణ నమ్మతని కి ♦ ర్పించితేని||

గీ|| మానసింహునితోఁ గూడి ♦ నేనుఁ గూడఁ
బ్రబలసైన్యంబులఁ గొని నీ ♦ పట్టణంబు
ముట్టడింగొని తునుకుదున్ ♦ మోసపుచ్చి
దాడివెడలుచునున్నాఁడఁ ♦ దప్పదిదియ|| 282

శా|| ఆజాబుం గని భీమసింగు మదిలో న ♦ త్యాగ్రహంబొంది యో
రీ! జీవచ్ఛవమా! త్వదాజ్ఞఁ గొని న ♦ ర్తింపంగ నీదాసుఁడే
రాజున్ లేదు; నినుం గణింప రిల మా ♦ రాజాధిరాజుల్ గసి నీ
రాజా! చేరిలక నోరుమూయుమనుచున్ ♦ వ్రాసెన్ జవాబంతటన్||283

గీ|| ఆజవాబును గని గ్వాలి ♦ యరు ప్రభుండు
కట్టలుకతోఁ దనకను ♦ లెఱ్ఱఁజేసి
భీమసింగ నృపాలాగ్ర ♦ ణా! మదీయ
బాహుబలమెఱిఁగించెదఁ ♦ బారిపోకు|| 284

శా॥ నాసత్వంబును నెన్నఁడీవెఱుఁగవో? ♦ నాకీ జవాబంపి యీ
నీ సామర్థ్యముఁ జూపినావుకద? కా♦నీ! రైన నేమాయెలే?
పీసం బేనియు దోసమేననక నీ♦పీచం బడంగించి హా!
దాసోహంబనిపించి తీరెద మదాం♦ధా! యింతగర్వంబురా?॥ 285

వ॥ అని యాగ్రహమొంది॥ 286

మ॥ అదిమొదలెన్నో సైన్యముల ♦ నాతఁడు సిద్ధముఁ జేసియుంచి యొ
క్కదినమునందుఁ బెక్కుతుర♦గంబులు నేన్గులు బండ్లు సైనికుల్
విదితపరాక్రముల్ సమర♦వీరులు బారులు ట... న
య్యుదయపురస్థ మీదికి మ♦హోగ్రస్థలితో వెడలెన్ నృపాలుఁడున్॥ 287

చ॥ అనుపమరోపమూని చని ♦ యల్లయుదేపురి రాచవారి కో
టనుఁగని ముట్టడింపఁగ, హు♦టాహుటి నొక్కకటారిఁబూని వెం
ట నలువు రంగరక్షకులు ♦ నల్వురువీరులు రాగ భీమసిం
గనృపతి గ్వాలియర్ నృపతిఁ ♦ గన్గొనవచ్చి నచించె నిక్రియన్॥ 288

కం॥ ఏయపకారము నీయెడఁ
జేయము కారణములేక ♦ చెనటులకి్రయనో
యీ! యిర్వురమునుఁ బోరిన
సీ! యనరే మనల రాజ ♦ శేఖరులెల్లన్॥ 289

ఉ॥ ఆత్మజ నేరికిత్తునో ధ♦రాధిప నందన! నీకనేల? నీ
యాత్మజ కీగతిన్ బరుల యాజ్ఞకు ♦ లోఁబడి పెండ్లిఁ జేసితే?
యాత్మ నధర్మమార్గమున♦కా చన నిచ్చెద నెన్నఁడేని ధ
ర్మాత్ములు వైరమూనెదరె? ♦ హా! గృహకృత్యములం దిలంచుచున్॥ 290.

మ॥ కనకంబా? ధనరాశులా? నగరులా? ♦ గ్రామంబులా? భూములా?
మనకున్ వైరముగల్గఁ గారణము లో ♦ క్ష్మాపాల! యోచింపుమా?
మనసంసారపు సంగతుల్ దలఁచి హా ♦ మర్యాదలం బాసి నీ
వును నేనుం జగడంబులాడఁ దలవం♦పుల్ గల్గవే రాజులన్॥ 291

క॥ ధరవర ! యీమాత్రిం బెదర
నరయక సేనాన్వితుండవై నిగబిగ నీ
వరుదెంచి వీరానన్నా
పురిముట్టడిఁ గొనుట నీకుఁ బోలునె చెప్పుమా॥ 292

చ॥ భ్రమఁగొని కోటగోడల పిరంగులఁ జేలిచి కూల్చినీవు ; నేఁ
గ్రమముగ నీదు సేనల గరం బడఁజేసెద, నిందువెట్ట లా
భముఁ గనరాదు ; కీర్తి తుపాకులఁ బట్టినఁ గానిరాద ? స
త్యముగఁ దలంప నీన నిహామా ? పరమా ? చెప్పుగా ! నరోత్తమా !॥ 293


క॥ రణమున వెన్నిచ్చియో నినునిటు
లనఁగఁదగితె ననుచు నెఘుడు ననుగొనకు మయా !
మననడతను గని నలువగు
ఘనులును సరియనినఁ గలుగుఁగద యాని మీలలో॥ 294

గీ॥ ఏల పలుపల్కులింక మేకాలు పైని
శిరమునిచ్చి తెలవాయెదవిరా గురుమునిసు
ధర్మమనితోఁచె నేని యో నరేశపాల !
రమ్ము నైగమ్ముఁ బూని యుద్ధమ్మొనర్ప॥ 295

వ॥ అని పలువిగ్రంభాల మేఘగంభీర భాషణంబులఁ బలికి కన్నెదుట నిలువంబడియున్న భీమసింగు భీకరాకారముఁ గన్నులారఁ గాంచి గ్వాలియరు ప్రభువగు సింధే దెందంబున నక్కజంబొంది తన యకారణ వైరంబునకు లోలోన లజ్జపడుచు వినయంబుగ నాతనికరంబుఁ బనకరింపనంట్టి యొక్క రహస్య ప్రదేశమ్మునకుం గొనిపోయి భీమసింగు చెవిలో నేమేమియో కొన్ని రహస్యవచనంబులఁ బలుకనాతఁడు నెలనెలఁబోయి దౌరా జయసింహుని సంగతి యెఱుంగక కూఁతురు న్చేదనని చెప్పి మోసపోతినే యని కొంత వితర్కించి తనమందిరంబునకుం జని కాలాంతరములచేత నాకు


మారియగు కృష్ణాకుమారి నిచ్చి నీకు వివాహమొనర్పఁ జాలఁ గావునఁ దద్విషయంబీవు నిరాశఁ జేసికొనవలయునని జయపుర నాథునకొక యుత్తరము వ్రాసి యంపె॥ 296

క॥ వివిధ విధవినుత కవితా
శ్రవణ నితాంత ప్రమోద ♦ సంయుతచిత్తా!
కవిగణనుత సుచరిత్రా!
ప్రవిమల గుణసాంద్ర! కృష్ణ ♦ రాయబుధేంద్రా॥ 297





కృష్ణాకుమారి.



చతుర్థాశ్వాసము.

గీ॥ "శత్రునృపుఁడు మిత్రుఁడగుఁ, బ్రాణ ♦ మిత్రుఁడు విధి
వశత శత్రుఁడౌ" ననునార్య ♦ వాక్య మీవు
కల్లఁ జేసి యొందరి మైత్రి ♦ నుల్లసిల్లు
సఖుఁడ ! వింటివే తరువాత ♦ జరిగినకథ ! ॥ 298

చ॥ తనయ నొసంగనందు నల ♦ ధారుణినాథుఁడు భీమసింగు జా
బును బనుపంగ దానిఁగని ♦ భూరివిచార సముద్రమంగునన్
మునిఁగి, యకారణంబు నను ♦ మోసముఁ జేసె నుదేపురీశ్వరుం
డని జయసింహుఁ డెంచి కడ ♦ కాలగమాని పగంగొనెన్మదిన్॥ 299

చ॥ పరిణయ యత్నముల్ విడచి ♦ పౌరుషమూని రణప్రయత్నముల్
గర మొనరింపఁ జొచ్చె నట ♦ కాంతుఁడయారె ! యున్న [illegible]
స్థిరతను మార్పఁ గల్గుదు గదే ? యల గాండివానిచేతిలాం
తయునఁ గలట్టి బొమ్మలు తృ♦ణాత్మ [illegible] గదు వాని [illegible]॥ 300

చ॥ [illegible]ణ మొనరించి నావలెనె ♦ [illegible] నుం
డె నచట మానసింహుఁ డిఁక ♦ ధీయుతి ఘోరకఁ గాలుదువ్వ యా
తనిఁ దొలుతన్ జయించెదఁ బ్ర♦చండతరా దాకెప భీమసింగునిన్
గొనియెదఁ గృష్ణనేను [illegible] వానమృగేంద్రుఁ డాయనన్॥ 301

ఉ॥ భూరితరప్రతాప రిపు♦భూప నితాంత దురంతవాహినీ
వార మపారపార మటు ♦ బార సురాసుర భీకరుండనై

పోరెద నారికై యతుడు ♦ భూపతి కీరములాడఁజొచ్చె హా!
పౌరుష మెట్టులుండినను ♦ బల్క్యూలకెందుఁ గొఱంత లేదుగా॥ 302

వ॥ ఇట్లు భీమసింహుఁ డాగ్రహోదగ్రవిగ్రహుండై సమరసన్నాహంబుఁ గావించి 303

సీ॥ వరుస నరేబియా ♦ పారసీకతురంగ
రాజంబులెక్కి ప ♦ క్రిములురాఁగ
రంగొత్తుపాకీ ఖ ♦ డ్గంగుల్ గరించులం
దలరారఁ బలువీరు ♦ లరుగుదేర
కరివాలములఁ బూని ♦ సరదారు లొకరొకర
దారునై చిబిర ♦ యడుగులు దేర
దినమహోత్సాహంతి ♦ రంగులై పొంగుచు
కీరభిలాధిపుల్ ♦ వెంటనంట

గీ॥ ఇంకమార్వాడభూపాలుఁ ♦ [illegible]
లేడు లే డేరికింగాన ♦ రాఁడురాఁడు
నిజము వానికి నూరెండ్లు ♦ నిండెనిండె
తరలుఁడని జయసింహుఁడు ♦ దాడివెడలె॥ 304

వ॥ మార్వాడ దేశంబున మానసింహుఁడు జయసింహుని సమాగమనంబది వరకె వినియుండుటంజేసి కాలవిళంబనం బాచరింపక యుద్ధసన్నద్ధుఁడై నిజనగర రక్షణార్థమై కొంత రాజపుత్రులనుంచి చెక్కుచెదరని తోఁ గూడుక పోయి [illegible] తానును [illegible] దేరెనంత. 305

చ॥ అతులితవైరభావముల ♦ నాజయసింహుఁడు మానసింహుఁడా
గతి నిజరాజధానుల సు ♦ ఖంబుగ నుండఁగ లేక వాహినీ
యుతులయి వచ్చివచ్చి కడ ♦ కొండొరు లొక్కెడఁ దాకి రద్దిప
ద్వ[illegible]పుడు ♦ వామకలోఁగల సుస్థలంబటన్॥ 306

గీ॥ అట్టులొండొరుల్ గలసి య ♦ త్యాగ్రహమున
రేగి తమసేనలకు హుషా ♦ రీ యొసంగ
విసుగుఁజెందక జయకాంతు ♦ వీడకుండఁ
బోరి రా రాజవీరులు ♦ ఘోరముగను॥ 307

వ॥ మఱియు నాయుద్ధంబున మానసింహుని సైన్యపు లనేకులు జయసింహున కుఁ దోడుగవచ్చుటచేతను, నిజసైన్యంబున నాతని సైనికులు పలువురు జయ సింహుని సేనలందుఁగలసి వానిని మోసపుచ్చుటచేతను మానసింహుండు విచారగ్రస్తుండై యూహించినాఁడేకలాగంబున నేయుపాయంబుఁదోఁపక॥ 308

గీ॥ ప్రాణమేయున్నఁ దనువునఁ ♦ జేవయున్న
బలుసుకుతినైను మెక్కుచు ♦ బ్రతుకవచ్చు
బ్రతికినం బెండ్లి కాకపో ♦ వునని యెంచి
పార్థివుఁడు పిక్కబల్మిఁ జూ ♦ పం దొడంగె॥ 309

గీ॥ పోరువిడనాడి సిగ్గుఁ బారి ♦ పోవుచున్న
మానసింహుని, జయసింహు ♦ నానఁబూని
దళములాయెడ వెన్నంటఁ ♦ దఱుమఁజొచ్చె
రాజభక్తియె శ్రేయస్క ♦ రంబుగాదె ? 310

చ॥ నిలునిలు పారిపోకు ధర ♦ ణీధవ ! కృష్ణను బెండ్లిసేతు; నీ
వలుగకుమోయి పెండ్లికొడు ♦ కా ! బహుమానము నిత్తునంచు భీ
తిలి వడిఁ బారిపోవునృప ♦ తిన్ జయసింహుఁడు హాస్యమాడుచున్
బలుకఁదొడంగె, నాపదల ♦ పాలగువానిని దెప్పనచ్చునే? 311

గీ॥ అకట! దిక్కుఁదోఁచనివాఁ ♦ డకయె మాన
సింహుఁడటు పాఱిపోవుచుఁ ♦ జేరువఁగల
యోగగడయను దుర్గంబు ♦ నొద్దఁజేరి
యందులోఁ డాగె రిపుభీతి ♦ మాడఁగుననుచు॥ 312

శా॥ ఆరాటంబున మానసింహుఁడకటా! ♦ ఆదుర్గమం దాఁగతిన్
దూరన్ శాత్రవులెల్లఁ గాంచి పడి నా ♦ దుర్గంబు భేదింపఁగాఁ
గ్రూరత్వమ్మున మేల్ ఫిరంగులుఁ దుపా♦కుల్ బేల్చినారౌర! దో
స్సారశ్రీరితులౌటఁ బ్రాణజయకాం♦క్షన్ బూని యొక్కుమ్మడిన్॥

వ॥ ఇట్లు జయపురసైన్యములు మానసింహునకై యోధగడదుర్గంబు భేదింప రెండుదినములు మహోత్సాహసమునఁ బ్రయత్నించిరిగాని దృఢతరంబైన తద్దుర్గ ప్రాకారకుడ్యంబు వారికభేద్యంబై తదుద్యమంబును నిరర్థకంబుఁ గావించె. పరివారమ్ముల కాహారపదార్థమ్ములు సరిపోయె. నిరాహారంబులగుట సైనిక నికాయంబులు చేవఁ గోలంగియుండె. సరదారుల ధైర్యం బశేషంబుగ క్షీణించె. దానంజేసి జయసింహుఁడు తనసేనయందు గోడమినయరిష్టమ్ము గష్టమ్ముగాఁ దోఁప సమరప్రయత్నమ్ము విడిచి నిజనగరాభిముఖుండై బయలుదేరి స్వగృహంబునం జేరె॥ 314

చ॥ తలఁచిన రెండుకార్యముల ♦ ధారుణినాథ ని మానసింహునిన్
గెలుచుటయయ్యె నింకఁ జని ♦ కృష్ణనిమిత్తము భీమసింగుతోఁ
గలహమొనర్పఁ గావలయుఁ ♦ గాన బిరాన నవీనసేనలన్
బొలుపుగఁ జక్కఁ జేర్చుకొని ♦ పోవలెఁ దేవలెఁ గన్యకామణిన్॥ 315

చ॥ అనితలపోసి యాదినమ ♦ యూదిగ నాజయసింహభూవరుం
డనయముఁ గ్రొత్త సైన్యముల ♦ నాయతముం బొనరింపఁ బూనె; నె
మ్మనమున రోషముల్ విడరు ♦ మానరు వైర మయారె! యేరికో
ఘనతరప్రాగ్రసంకటము ♦ గల్గినదాక ససుంధరాధిపుల్॥ 316

వ॥ అట్లు జయసింహుండు సర్వసమర సన్నాహమ్ము శీఘ్రమ్ముఁ జేసికొని తో
సావేశ పరవశుండై యొక్కదినంబున॥ 317

శా॥ ఏలోకంబునఁ గూఁతు దాఁచునో బలా♦రే! భీమసింగంచుఁ దా
నోలిన్ సేనలతో బయల్వెడలె న♦త్యుత్సాహియై గాని హా!

యేలోకమ్ము సమస్తలోకములలో ♦ నింపైన లోకమ్మొ? వా
డాలోకంబునఁ గూఁతుఁ దాదుననటం ♦ చారా జెలుంగందెదన్॥ 318

ఉ॥ ధీరత శూరతన్ జని యఁ♦దేపురి కోటను ముట్టడింపఁగాఁ
బౌరులు లోనివారలును ♦ బైఁగలవారలుఁ బైకిలోని కా
చారపు రాకపోకల క♦సాధ్యము గల్గెనుగాని దీన నె
వ్వారికి నంతగా భయము ♦ వాటిలలేదది యేమిచిత్రమో॥ 319

కం॥ రాజస్థానమునంగల
రాజులనేకుల్ గడంగి ♦ రాజానన కై
ఆజయపుర నాథునివలె
రాజసమున భీమసింగు ♦ రాణేంగున్నవకున్॥ 320

ఉ॥ వాసిసిరి జాబులో ధరణి♦సాల! కుమార్తె నోసంగుమందు బల్
రోసముతోడ ; నానసన♦యుండుచు బంతము వీడకప్పుడే
వాసె నిరాశఁజెందుఁడని ♦ వారికి; వార లవారితాగ్రహం
[illegible] ♦ యేగిరి తత్పురి ముట్టడింప నాన్॥ 321

చ॥ తరుణి నోసంగునో భయప♦దారుణ సంగరరంగమధ్యమం
దరయఁగ మత్ప్రతాపజని♦తానలకీలలఁ జచ్చునో మహీ
వరుఁడల భీమసింగని యఁ♦నారిపురోగకపాయితాత్ముఁడై
భరతపురప్రభుండుజనె ♦ భానురమత్తగజాధిరూఢుఁడై॥ 322

ఉ॥ అంబురుహాననన్ వినయ ♦ మారఁగఁ దోడ్కొనివచ్చి నాదుపా
దంబుఁలపైని వైచుగతి ♦ దర్పమెలర్పఁగ భీమసింగుతో
డం [illegible]సేతునని ♦ డంబములాడుచు భీకరాకృతిన్
దొంబదివేల సైనికుల♦తోఁ జనె బుందెలుఖండనాథుఁడున్॥ 323

ఉ॥ నాగవమార నాకెదురు♦గా నరుదెంచి బిరానవల్లుఁడా
రార! మదాత్మజాతఁగొను♦రా యని కన్నియనీయకున్న నా

ధారుణినాథుకోట నీఁక ♦ ధారుణిఁ గల్పెదనంచు నేగె నా
ల్వూర ధరావరుండు మద♦వారణ మెక్కి సమస్తసేనతోన్॥ 324

క॥ ఈధరణీశ్వరులన్ నా
కేధరణీశ్వరుఁడు నైన ♦ నెనయగునే బిం
బాధరి నిదె తెచ్చెదనని
జోధపురేశ్వరుఁడు వెడలె ♦ శూరులు గొలువన్॥ 325

గీ॥ పొలుపుమీరంగ బంగారు ♦ బొమ్మ యైన
కృష్ణఁ గొనివచ్చి పెండ్లాడి ♦ యెల్లసుఖము
లనుభవించెదఁ గాక నే♦ ననుచు వెడలె
నగరముననుండి యూరూప ♦ నగరవిభుఁడు॥ 326

గీ॥ వీరు వారని యన నేల? ♦ వీరులైన
వారలెల్లరు నన్నారిఁ ♦ గోరికోరి
అందరానట్టి ఫలమున ♦ కాశఁ జెందు
కరణి ముట్టడిఁ గొని రుదే♦పుర మయారె॥ 327

క॥ లేఁడా మీ తోఁడెవ్వాఁడున్?
రాఁడా పోరాటమాడ? ♦ రాజానన మా
కీడా? మాకీడా? మా
కీడా యే తోఁడు? ననుచు ♦ నెల్ల నృపాలుల్॥ 328

వ॥ కానవచ్చిన రాజనౌఖరులనెల్లర మర్దించుచు ననేక విధంబులఁ బాధ పె
ట్టుచు నల్లకల్లోలమొనర్చుచుండ భీమసింగడి యొతేంగి శత్రుసమూహంబు
ల వారింపఁ దనసైనిక నికాయమ్మునకు నియోగింప 329

చ॥ పలుతర వాలులీటెలుఁ దు♦పాకులు బాకులు శూలముల్ ఫిరం
గులుఁ బరశుల్ గురారములుఁ ♦ [illegible] ధరించి కోటబు
రుజులపయి కెక్కి నిప్పులను ♦ రుప్పఁదొడంగిరి గుప్పుగుప్పునన్
జెలువుగ సింహనాదములఁ ♦ జేసిరి మోసిరి ఢక్కలుక్కునన్ 330

శా॥ నాకాధీశ నిభప్రతాపులగు భూ♦నాథోత్తముల్ సత్వరగ
ప్రాకారంబునఁ గూల్ప నాల్గు నెలలో♦రా! యత్నముం జేసి, యా
ప్రాకారంబునఁ జిన్నచెప్పయిన రా♦ల్పంజాలలేరైరి త
త్ప్రాకారస్థపటుత్వ ... ♦ ... బెంత వర్ణించెదన్॥ 331

చ॥ ఇది సురలెల్లవచ్చి సృజి♦యించిన కోటయొ? మాఫిరంగి గుం
డ్లదుటుగ నెంతిదాకినను ♦ వ్యర్థములై నసుచుండెఁ జూడమే
కుదురుగ నెల్లెడంగలుగు ♦ కోటలఁ ? గోటలకోట్లమేటియౌ
నుదయపురమ్ము కోట భళి♦రో ! యని మెచ్చిరి రాజులెల్లరున్ 332

ఉ॥ ఔర ! యరాతులేక్షణము ♦ నందున గోడలుదాటి కోటలోఁ
జేరదుగోయటంచు నృప ♦ శేఖరుఁడౌ మనభీమసింగు దా
నారయుచుండె భస్రముగ ♦ నాపయి బుర్జులనెక్కివాహినీ
వారము హెచ్చుగన్ నిదురఁ ♦ బాసెను తప్పక ... 333

గీ॥ ఉక్కడక్కయు పృక్కయు ♦ నొక్కఁడైన
నుదయపుర సైనికుఁడు వెన్క ♦ కోడఁడయ్యెఁ
బదులసేనల నూరసు ♦ పాలునైన
నుదయపురిసైన్యముల సంఖ్య ♦ యుండెడయ్యె॥ 334

గీ॥ ఇధి ... మమ్ము లేకయే ♦ వేలకొలఁది
నరుల సేనలు రాఁజొచ్చె ♦ ననుదినమ్ము
ననుదినంబునుఁ బోరాట ♦ మాడియాడి
తఱుగఁ జొచ్చె నుదేపుర ♦ దళము లకట॥ 335

సీ॥ మొండెముల్ దుండెముల్ ♦ మునిఁగి తేలుచునుండఁ
గాల్వలై రక్తము ♦ గారఁజొచ్చెఁ
బలుఫిరంగులఁ గు♦పాకుల నుద్భవిలు మహా
నలకీల లంబర ♦ తలమునంటె

నలువంకలఁ జైని♦కుల కళేబరములు
కుప్పతిప్పలుగాఁగ ♦ నుప్పతిల్లె
మృతహయానేకప ♦ వితతుల్ దదాహవ
ప్రాంతంబునందుఁ బూ♦ర్ణముగ నిండె
గీ॥ రాజపుత్రుల సంగర ♦ రంగమందు
మృత్యుదేవత ప్రత్యక్ష ♦ దేవియగుచుఁ
దాండవం బాడుచుండెఁ బ్ర♦చండలీల
శాకినీ ఢాకినీ ముఖ ♦ సఖులు గొలువ॥ 336

వ॥ అట్లు భయంకరంబుగ సమరంబు జరుగుచుండ నొక్కనాఁడు, జయపురేశ్వరుఁడైన జయసింహుఁడు తనకుఁ గృష్ణాకుమారిపైఁ గల మోహాతిశయంబున నిరాశ వహింపనేరక భీమసింగు నెట్టులైన నయభయంబుల నొప్పించి కన్యకామణిని సంపాదింపవలెనని యూహించి తనసరదారులలో శేముషీశ్రేయుండగు నొకసరదారునిం జేరఁజీరి యిట్లనియె॥ 337

చ॥ పనిఁగొని భీమసింగ నరి♦పాలుని పాలికిఁ బొమ్ము నిన్నునేఁ
బనిచితినందుఁ జెప్పుము నృ♦పాలుర కింతటి పంతమెందు రా
దనుము యశంబు బోవునను ♦ మాడినమాట తెఱంగు కూఁతుని
చ్చిన రణమెల్లమాన్ప జయ♦సింహుఁ డటంచును నొక్కిపల్కుమా॥ 338

సీ॥ తనయ నీయకయున్నఁ ♦ దనకీ దినముతోడ
నిజముగా నూరేండ్లు ♦ నిండు ననుము
ఏలీల నైన నే ♦ మీకోట గోడలఁ
బడనేసి లోనికి ♦ వత్తుననుము
మూడుకన్నులవాఁడు ♦ తోడువచ్చిన నీదు
పీచమడంతుము ♦ విడువ ననుము
జయపురేశ్వరుఁడు కృ♦ష్ణను జేరఁదీసి నీ
వరయుచుండ ము♦ద్దాడు ననుము

గీ॥ అబల నిచ్చిన బ్రీతిచేసి ♦ వనుము ; సంధ,
కోడఁబడుట యుక్తమంబని ♦ నుడివె వనుము,
పిచ్చిపంతమ్ము లిఁకఁగట్టి ♦ పెట్టుమనుము
మనము సఖులము బంగరు ♦ నను వనుము॥ 339

ఉ॥ ఇందఱు రాజులుండఁగ నిది ♦ నెవ్వరికిచ్చిన [illegible]
బొందెపగో యటంచు భయ ♦ మొందఁగరాదను మీనృపాలురన్
నందన నాకొసంగిన యశ♦ంబున గెల్చెద నంచుఁ బల్కి యీ
గందరగోళమునం బడెఁ ♦ గార్యముగాదని బుద్ధిచెప్పుమా॥ 340

చ॥ అనిపనుపంగ నేగి యతఁ ♦ డల్లయు దేపుర నాథునింగనుం
గొని జయసింహుఁ డన్నపలు♦కుల్ వినిపింపఁగ భీమసింగు నె
మ్మనమున నేమియో తలఁచి ♦ మారన కాసరదారు నడ్డె పొ
మ్మనియె నసహ్యాభావమున ♦ నాతఁడు బోయెను సిగ్గు సిగ్గునన్ 341

వ॥ అట్లు నిరుత్తరుండైన సరదారునిం బంపి యన్నివిధంబులఁ దనయుల్లం బల్ల
కల్లోలం బగుటం జేసి యేమియుం దోఁపక కార్యసాధనోపాయంబుఁ గాన
క తనముఖ్య ప్రధానిని రావించి సైన్యోపేతుఁడయ్యు విధివశంబున వి
చారాయత్త చిత్తుఁడై భీమసింగిట్లనియె॥ 342

శా॥ కంటేమంత్రి ! యదృష్టహీనులము ని♦క్కంబీవునన్నేను ; ము
క్కంటిం గెల్తు రుదేపురాధపులు సం♦గ్రామంబునందంద నిం
టింటంబల్కరె దేశదేశముల నా ♦ రేవేళ నాకీర్తి నా
యింటన్ నిల్చునటంచుఁ దోప దకటా ♦ యీయుల్లరుల్ జూడఁగాన్॥

క॥ నాకిల్లుఁడు కాఁడగునని
చేకొనమీ రాణ్వాడ భీమ ♦ సింహునిఁదలఁపన్
నాకమునకేగె నాతఁడు
నాకూఁతురుపాపమొకొ ♦ నాపాపమొకో॥ 344

చ॥ చనినన్నృపాలుఁ గూరిచి వి♦చారమునొందక నాకుమారికన్
గొని జయసింహభూపవరునకుం ♦ దగఁ బెండిలిసేతునంచు నే
ననుకొన గ్వాలియర్ నృపతి ♦ యడ్డమువచ్చి యతండుభీరుడం
చునుఁ బయిపెచ్చు షండుఁడను♦చున్ వచియించెనమాత్యశేఖరా!॥ 345

క॥ తే రెజననీజనకులు?
గారాబుంకొమరితలను ♦ గనరే మంత్రీ!
వారికిఁ బెండ్లియొనర్పరె?
[illegible] ♦ నెందుంగలదే?॥ 346

చ॥ వనితయు నిల్లువాకలియు ♦ వైభవమేమియు లేకపోయినన్
జని వనమందునన్ మునుల ♦ చెంతను గాలముఁ బుచ్చుటొప్పుగా
కనయము ప్రేక్షకుల ♦ నందఁగఁజేసెడు నాడుబిడ్డలన్
గనవలెనంచుఁ గోరనిఁక ♦ నాయన! నాపగవారికెవ్వరున్॥ 347

చ॥ అతిసౌందర్య, మతిప్రతాప, మతి వి♦ద్యాసక్తి, శాస్త్రంబులం
దతినైపుణ్య, మతిప్రకాశ మతిధ♦ర్మాచార, మింకెన్నియో
అతులంబుల్ గల నాకుమార్తెయెడ? నా♦హా! యిన్నియుం జూడఁగా
